జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 86 విశాఖపట్నం శనివారం 03 డిసెంబరు 2022 8 పేజీలు వెల : 5.00

## లేక్ వ్యూ రెస్టారెంట్ ను ప్రారంభించిన జగన్





కడప : వైఎస్సార్ జిల్లా లింగాల మండలం, పార్నపల్లి గ్రామ సమీపంలో ఉన్న చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో పర్యాటకులను ఆకర్షించే విధంగా రూ.4.1 కోట్లతో నిర్మించిన లేక్ వ్యూ రెస్టారెంట్, పార్కును, రూ.1.5 కోట్లతో ఏర్పాటు చేసిన బోటింగ్, జెట్టీలను ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఇందులో పాంటున్ బోటు (15 కెపాసిటీ),డీలక్స్ బోట్ (22కెపాసిటీ), 6 సీటర్ స్పీడ్ బోట్ ,4 సీటర్ స్పీడ్ బోట్ లు ఉన్నాయి. అలాగే పర్యాటకుల భద్రతా చర్యల్లో భాగంగా స్టేట్ డిసాస్టర్ రిస్క్యూ (ఎస్డిఆర్) బోట్, ఫైర్ సర్వీస్ బోట్ లను, లైఫ్ జాకెట్లను అందుబాటులో ఉంచారు. అలాగే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. లేక్ వ్యూ పాయింట్ వద్ద నుండి రిజర్వాయర్ అందాలను తిలకించారు. ముందుగా చిత్రావతి రిజర్వాయర్ లో పాంటున్ బోటులో ముఖ్యమంత్రి కాసేపు విహరించారు. చిత్రావతి లేక్ వ్యూ ప్రకృతి అందాలను ఆయన తిలకించారు. ముఖ్యమంత్రితో పాటు బోటులో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి అంజాద్ బాషా, కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఎస్పీ అన్బు రాజన్, సీఎం సెక్రటరీ ధనుంజయ రెడ్డి, ఓ.ఎస్.డి సీ.ఎం.ఓ కృష్ణమోహన్ రెడ్డి, టూరిజం ఎండి కన్నబాబు, పాడ అనిల్ కుమార్ రెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రెడ్డి పాల్గొన్నారు.

## రేపు విజయవాడకు రాష్ట్రపతి

### రాష్ట్రపతి గౌరవార్ధం విందు ఇవ్వనున్న గవర్నర్



ఫైల్ ఫోటో

అధికారిక పర్యటనలో భాగంగా భారత రాష్ట్రపతి మాననీయ ద్రౌపతి ముర్ము ఆదివారం విజయవాడ రాజ్ భవన్ కు విచ్చేయనున్నట్టు గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా తెలిపారు. రాష్ట్రపతి విజయవాడ ఆగమనం మొదలు విశాఖపట్నం పర్యటన వరకు గవర్నర్ అన్ని కార్యక్రమాలలోనూ పాల్గొంటారు. రాష్ట్రపతి నాలుగవ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు డిల్లీ నుండి బయలు దేరి 10.15 గంటలకు విజయవాడ చేరుకుంటారు. అక్కడి నుండి నేరుగా తాడిగడప పురపాలక సంఘం పరిధిలోని పోరంకి మురళి రిసార్టు లో (పోరంకి – నిడమానూరు రోడ్డు) రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పౌర సన్మానానికి ద్రౌపతి ముర్ము హాజరవుతారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మాననీయ బిశ్వభూషణ్ హరిచందన్, గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పక్షాన రాష్ట్రపతిని సన్మానిస్తారు. ఇక్కడ ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలుస్తారు. అనంతరం రాజ్ భవన్ కు చేరుకుంటారు. రాష్ట్రపతి గౌరవార్ధం రాజ్ భవన్లో గవర్నర్ ఇచ్చే అధికారిక విందుకు ద్రౌపతి ముర్ము హాజరవుతారు. తదుపరి మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో విజయవాడ నుండి ప్రత్యేక విమానంలో బయలు దేరి ఇక్కడి నుండి విశాఖపట్నం నావల్ ఎయిర్ స్టేషన్ ఐఎన్ ఎస్ దేగాకు చేరుకుంటారు. అక్కడ జాతీయ రహదారుల సంస్థ ఏర్పాటు చేసిన విభిన్న కార్యక్రమాలలో భాగంగా నూతన రహదారులకు ప్రారంభోత్సవాలు. శంఖుస్థాపనలు చేస్తారు. రాత్రికి అక్కడి నుండి నేరుగా తిరుపతి చేరుకుంటారు. సోమవారం ఉదయం తిరుమలలో స్వామివారి దర్శన అనంతరం, గోశాలను సందర్శిస్తారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థులతో ప్రత్యేకంగా భేటీ అవుతారు. తిరుపతి నుండి మధ్యాహ్నం నేరుగా డిల్లీ పయనం అవుతారని గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా తెలిపారు.

## సీఎం పదవి నాకు కొత్త కాదు: చంద్రబాబు



నిడదవోలు: సీఎం పదవి నాకు కొత్తా అని టీడీపీ నేత చంద్రబాబు ప్రశ్నించారు. ఒక సైకో ఊరికో సైకో తయారుచేస్తున్నాడని దుయ్యబట్టారు. నిడదవోలులో చంద్రబాబు 'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో సైకో పాలన కొనసాగుతోందన్నారు. ఇంత నీచమైన సీఎంను తన రాజకీయ జీవితంలో చూడలేదని, ఒక సైకో ఊరికో సైకోను తయారుచేస్తున్నాడని మండిపడ్డారు. ఏ తప్పూ లేకపోయినా అమరరాజా బ్యాటరీస్‌పై కేసులు పెట్టారని, కేసులపై కేసులు పెడుతూ మాజీమంత్రి నారాయణ ను వేధిస్తున్నారని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తిచేయాలని నిరంతరం పనిచేశానని, రైతుల పొలాలకు నీరు ఇచ్చేందుకు ఎంతో దూరదృష్టితో వ్యవహరించానని చంద్రబాబు గుర్తుచేశారు. జగన్‌రెడ్డి సర్కార్ పోలవరం ప్రాజెక్ట్‌ను గోదావరి నదిలో కలిపేసిందని దుయ్యబట్టారు. ఏపీకి జీవనాడి లాంటి పోలవరాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. డ్వాక్రా సంఘాలను సీఎం జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. పరదాలు, పోలీసులను అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి పాలన చేస్తున్నారని చంద్రబాబు ఎద్దేవాచేశారు.

**కార్యకర్తలకు అండగా ఉంటా**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటించారు. కొవ్వూరులో దివ్యాంగుడైన టీడీపీ పార్టీ కార్యకర్త ఎలుగంటి శ్రీనివాస్ తో మాట్లాడేందుకు గాను చంద్రబాబు నేలపై కూర్చున్నాడు. ఆ కార్యకర్తతో కాసేపు ముచ్చటించాడు. అతని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్‌కు పార్టీ తరపున ఆర్థిక సాయం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. దీంతో స్థానిక పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. కార్యకర్తల కుటుంబాలను అండగా ఉంటానని చంద్రబాబు నాయుడు అన్నారు.

## ఏపీలోని పలు ఆస్పత్రుల్లో ఈడీ సోదాలు..




విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ఆస్పత్రుల్లో ఈడీ సోదాలు జరుగుతున్నాయి. గుంటూరు మంగళగిరిలోని ఎన్నారై ఆస్పత్రుల్లో ఈడీ సోదాలు జరుగుతున్నాయి. ఢిల్లీ నుంచి వచ్చిన నాలుగు ప్రత్యేక బృందాలు ఎన్నారై ఆసుపత్రి, ఆసుపత్రి కమిటీ సభ్యుల ఇళ్లలోనూ సోదాలు నిర్వహిస్తోంది. ఎన్ఆర్ఐ ఆసుపత్రి పాత మేనేజ్మెంటులోని డైరెక్టర్ ఇళ్లల్లోనూ సోదాలు నిర్వహిస్తున్నారు. ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో భారీగా అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై ఈడీ ఈ సోదాలు నిర్వహిస్తోంది. కోవిడ్ సమయంలో భారీగా అవకతవకలకు పాల్పడ్డారని గతంలోనే కేసు నమోదైంది. మాన్యువల్ రసీదులు.. నకిలీ రసీదులతో నిధులను పక్కదారి మళ్లించారని.. కోవిడ్ సమయంలో ట్రీట్మెంట్ తీసుకున్న 1500 పేషంట్ల వివరాలను రికార్డుల్లో చేర్చలేదని గతంలోనే గుర్తించారు అధికారులు. కొంత మంది ఉద్యోగుల సహకారంతో దొంగ ఖాతాలకు నగదు మళ్లింపులు జరిగినట్టు ఆరోపణలు రావడంతో ఈ సోదాలు నిర్వహిస్తున్నారు.

## మొయిన్‌పురి ఉప ఎన్నికలో కాషాయ పార్టీని మట్టికరిపిస్తాం : అఖిలేష్ యాదవ్

లక్నో : మొయిన్‌పురి లోక్‌సభ ఉప ఎన్నికలో కాషాయ పార్టీని మట్టికరిపించి ఘన విజయం సాధిస్తామని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పీ) చీఫ్, యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మొయిన్‌పురిలో బీజేపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ గెలుపు కోసం అడ్డదారులు తొక్కుతోందని ఆరోపించారు. ఈ ఎన్నికలో గెలుపొంది ములాయం సింగ్ యాదవ్‌కు నివాళి అర్పిస్తామని అఖిలేష్ పేర్కొన్నారు. ఎస్‌పీ వ్యవస్థాపకుడు ములాయం మరణంతో మొయిన్‌పురి లోక్‌సభ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఎస్‌పీ కంచుకోట మొయిన్‌పురిని నిలుపుకునేందుకు ఆ పార్టీ సర్వశక్తులు ఒడ్డుతోంది. ఎస్‌పీ అభ్యర్ధిగా డింపుల్ యాదవ్ బీజేపీ అభ్యర్థి రఘురాజ్ సింగ్ సఖ్యతో ద్విముఖ పోరులో తలపడుతున్నారు. మొయిన్‌పురిలో తమ పార్టీ అభ్యర్ధిని గెలిపించుకునేందుకు పాలక బీజేపీ చెమటోడుస్తోంది.

## అవినీతిని కడిగేసేందుకు ఒక్క ఛాన్స్ ఇవ్వండి: కేజ్రీవాల్



న్యూఢిల్లీ: ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో పేరుకుపోయిన అవినీతిని కడిగేసేందుకు తమకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అక్కడి ఓటర్లను కోరారు. వచ్చే ఆదివారం (డిసెంబర్ 4) ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో కేజ్రీవాల్ ఇవాళ నగరంలో వ్యాపారులతో సమావేశమయ్యారు. ఢిల్లీలో అధికారం తమది ఉంటే, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ చేతిలో ఉన్నదని, దాంతో ఢిల్లీలో వాయు, నీటి కాలుష్య నివారణకు ఏమీ చేయలేకపోతున్నామని కేజ్రీవాల్ చెప్పారు.

## నీటివాటాలపై జలపోరు..

### కృష్ణా నదీ జలాల వివాదాలపై నేడు కీలక భేటీ




హైదరాబాద్, : మహారాష్ట్ర పశ్చిమ కనుముల్లో పుట్టి కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మీదుగా ప్రవహిస్తున్న కృష్ణా నదీ తనతో పాటే వివాదాలను కూడా మోసుకువెళ్లుతుంది. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణాజలాల పంచాయితీ ఎనిమిదేళ్లుగా ముదురుతున్నా పరిష్కారం వైపుకు వెళ్లడంలేదు. ఇప్పటి వరకు నాలుగు పర్యాయాలు కృష్ణానదీ యాజమాన్యం బోర్డు తెలుగు రాష్ట్రాల ఇంజనీరింగ్ చీఫ్ లతో సమావేశాలు ఏర్పాటుచేసి తాత్కాలిక ఒప్పందాలు కుదిర్చినా సమస్య శాశ్వత పరిష్కారానికి నోచుకోలేదు. 5వ పర్యాయం రేపు శనివారం ఆంధ్ర, తెలంగాణ ఇంజనీరింగ్ చీఫ్ లతో కృష్ణా జలాల పంపిణీ పై చర్చించేందుకు కెఆర్ఎంబీ ఆహ్వానాలు పంపించింది.తెలుగు రాష్ట్రాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరుకాకుంటే కేఆర్ఎంబీ స్వతహాగా నీటి పంపకాలు చేసే అధికారం ఉందని అధికారులు చెప్పారు. ఉదయం 11 గంటలకు జలసౌధలో తెలంగాణ,ఆంధ్ర ఇంజనీరింగ్ చీఫ్ లతో కేఆర్ఎంబీ సమావేశం కానుంది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేస్తున్న అభ్యంతరాలు, రాసిన లేఖలపై మొదట సమావేశంలో చర్చించనున్నారు. ఇందులో ఇప్పటికే తెలంగాణ ప్రాజెక్టులను ఆక్షేపిస్తూ ఆంధ్ర లేఖలు రాసింది.. పాలమూరు, రంగారెడ్డి, డిండీ, కల్వకుర్తి, భక్తరామదాసుకు నికర జలాలులేకపోయినప్పటికీ తెలంగాణ నిర్మిస్తూ కృష్ణాజలాలను అధికంగా ఉపయోగించుకుంటుందని ఆంధ్ర ఆరోపించింది. ఈ అంశాలపై చర్చ అనంతరం తెలంగాణ అభ్యంతరాలను చర్చించనున్నారు. ఇందులో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ సామర్థ్యం పెంపు, సంగమేశ్వర ప్రాజెక్టు, హంద్రీనీవా ప్రాజెక్టుల పై అభ్యంతరాలు చెప్పనుంది. అలాగే నాగార్జున సాగర్ కుడికాలువకు సమానంగా ఎడమ కాలువకు నీటి కేటాయింపులు ఉండాలని తెలంగాణ పట్టుబట్టనుంది.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యం



నెల్లూరు, డిసెంబర్ 2 : ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ముత్తుకూరు మండలం గోవిందరెడ్డిపాలెం గ్రామంలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి మంత్రి శాస్త్రోక్తంగా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గోవిందరెడ్డి పాలెం గ్రామంలో చెన్నకేశవ స్వామి ఆలయాన్ని నిర్మించాలని ప్రజలు అనేకసార్లు విజ్ఞప్తి చేశారని, గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం, కరోనా పరిస్థితుల వల్ల ఆలయ నిర్మాణం జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో టిటిడి సహకారంతో పూర్తి చేసేందుకు పనులు మొదలు పెట్టడం శుభపరిణామమని, దీంతో గ్రామస్తుల కల నెరవేరుతున్నట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీ కాలనీల్లో ఆలయాల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే మొదలైన ఆలయాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, ఈ ఆలయాన్ని కూడా త్వరలో పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారు. ముత్తుకూరు మండలంలో సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న నాన్ ఫిషర్ మెన్ ప్యాకేజీని ప్రజలందరికీ అందించామని, ఇంకా 1200 కుటుంబాలకు సాంకేతిక కారణాలతో నగదు జమ కాలేదని, వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించి వారికి కూడా నగదు జమ చేసేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. గ్రామాల అభివృద్ధికి సంపూర్ణ సహకారాలు అందిస్తూ, ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, ఎంపీపీ గండవరపు సుగుణమ్మ, సర్పంచ్ యెంబేటి సుధాకర్, తాసిల్దార్ మనోహర్ బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు విష్ణువర్ధన్ రెడ్డి, చిన్నపరెడ్డి, సమరసత సేవ ఫౌండేషన్ సభ్యులు రాంబాబు, చెంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్స్ సాధించిన చీరాల సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు



చీరాల, డిసెంబర్ 02, ప్రజా పాలన : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి విద్యార్థులు, విశేష ప్రతిభ కనబరిచి, మరోసారి కళాశాల పేరు మారుమోగించారు. యన్.పి.టి.ఇ.యల్ వారు నిర్వహించిన పరీక్షలలో, బంగారు పతకాలను సాధించి నట్లు, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు లు సంయుక్తంగా తెలియజేశారు. ఇటీవల యన్.పి.టి.ఇ.యల్ వారు నిర్వహించిన జావా ప్రోగ్రామింగ్ పరీక్షలలో, బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన, మూడవ సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థులు బంగారు పతకాలను, 50 మంది విద్యార్థులు సిల్వర్ మెడల్స్ ను సాధించినట్లు, కళాశాల ప్రధానోధ్యాపకులు డా.మొయిద వేణుగోపాల రావు తెలియజేశారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన, మూడవ సంవత్సరం చదువుతున్న యస్.కె. జమీర్ బాష మరియు పి. చాణిక్య సూర్యనారాయణలు బంగారు పతకాలను సాధించినట్లు, సి.యస్.ఇ విభాగాధిపతి డా. పి.హరిణి తెలియజేశారు. ఈ పరీక్షలలో వివిధ కోర్సులకు సంబంధించి, 270 మంది విద్యార్థులు, సర్టిఫికెట్లు సాధించినట్లు, యన్.పి.టి.ఇ. యల్ కన్వీనర్ డా.డి.వి.యన్ సుకన్య తెలియజేశారు. ఈ సందర్భముగా జరిగిన అభి నందన కార్యక్రమములో, బంగారు పతకాలను సాధిం చిన విద్యార్థులను అభి నందించారు. ఈ సందర్భముగా జరిగిన అభినందన కార్యక్రమం లో వివిధ విభాగఅధ్యాపకులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొ న్నారు.

## మై సిటీ మై ప్రైడ్ అవగాహన సదస్సు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 2:పండిట్ నెహ్రూ జీవీఎంసీ హై స్కూల్ లో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో , “”మై సిటీ మై ప్రైడ్ “”లో భాగంగా రేట్ your city ప్రోగ్రాం ని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ,విశాఖ నగరాభివృద్ధికి తల్లిదండ్రుల యొక్క అమూల్యమైన అభిప్రాయాన్ని తెలియజేసి విధంగా ,నవంబర్ 9 వ తారీకు నుండి డిసెంబర్ 23 వరకు జరిగే రేట్ యువర్ సిటీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ యొక్క అమూల్యమైన అభిప్రాయాలను గూగుల్ లింక్ మరియు క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా తెలియజేయవచ్చునని అవగాహన పరచడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్మార్ట్ సిటీ సిబ్బంది శ్రీ నాగేశ్వరరావు గారు మోహన్ గారు పాఠశా పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి తిరుమల్ శ్రీదేవి గారు వెంకటేష్ ఇంగ్లీష్ మాస్టర్ గారు నాగభూషణం మాస్టర్ గారు మ్యాథ్స్ లక్ష్మణ్ కుమార్ గారి పి ఎస్ మేడం గారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు శ్రీమతి తిరుమల శ్రీదేవి గారు మాట్లాడుతూ ఏ విధంగా ఆన్సర్ చేయాలి విషయాలని తెలియచెప్పారు

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, డిసెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :పేదల సంక్షేమంకోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుచేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 39 వ వార్డు దుర్గాపురం ప్రాంతానికి చెందిన టిడ్కో గృహాల లబ్ధిదారులకు శుక్రవారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసిన దస్తావేజులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సొంతిళ్లు కలిగి ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి పైగా పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీచేసి పట్టాలను కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. మొదటి విడతగా గృహ నిర్మాణాలు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని టిడ్కో లబ్ధిదారులకు గృహాలను అప్పగించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అర్ధాంతరంగా గృహ నిర్మాణాలను మధ్యలోనే నిలిపివేసిందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే ఈగృహ నిర్మాణాలను పూర్తిచేసి అన్ని మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు అప్పగిస్తున్నామని అన్నారు. లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన దస్తావేజులతో గృహాలను అప్పగించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 300 అడుగుల గృహాలను ఉచితంగా రూపాయికే రిజిస్ట్రేషన్ చేసి అప్పగిస్తున్నామని గృహ నిర్మాణాల విషయంలో లబ్ధిదారులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో ఎక్కడా రాజీ పడకుండా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని అన్నారు. పట్టణంలో టిడ్కో లబ్ధిదారులందరికీ గృహాలను అప్పగించడం జరుగుతుందని పేదలకు సొంతిళ్లు సమకూరడంతో ఇంటి అద్దె బాధ తప్పి ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం కలిగిందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రజలు మరింత బలపడి, ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ బి వెంకటరమణ, వైసీపీ నాయకులు కొల్లి ప్రసాద్, కోయ శ్రీరామ్మూర్తి, ఎర్రవరపు సూర్యనారాయణ, బంకపల్లి వెంకన్న, వలవల బాబి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన పూరిల్లు..



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 2 : భీమిలి జోన్ 3వ వార్డు గొల్లవీదిలో శుక్రవారం పట్టపగలు వెంపాడ పద్మ యెక్క పూరిళ్లు అగ్నికి ఆహుతై రోడ్డున పడ్డ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అధికారులకు విజ్ఞప్తి చేశారు. వెంపాడ పద్మ ఇంట్లో డింగి అప్పలనర్సమ్మ వాళ్ళ అబ్బాయి ఎర్రయ్య రెడ్డి అద్దెకు ఉంటున్నారు. ఎర్రయ్య రెడ్డి భవాని మాలధారణ ధరించడంతో ఇంట్లో జ్యోతి వెలిగించి నిత్యం పూజలు చేస్తుంటారు. శుక్రవారం అనుకోకుండా ఉదయం 11 గంటల సమయంలో వెలిగించిన జ్యోతి పెద్దదై పూజా సామాగ్రికి నిప్పు అంటులోవడంతో మంటలు చెలరేగాయి. దాని ద్వారా మొత్తం పూరిళ్లు అగ్నికి ఆహుతై%శీ%దని స్థానికులు తెలిపారు. వెంటనే దగ్గరలో ఉన్న తెలుగదేశం పార్టీ నాయకులు డింగి సత్యనారాయణ, స్థానిక యువత సహాయంతో ప్రమాదం జరిగిన సంఘటనకు వెళ్లి ఫైర్ ఇంజన్ ద్వారా మంటలు ఆర్పారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, మారోజు సంజీవకూమార్ లు సంఘటనా స్థలానికి వెళ్లి, ప్రమాదం జరిగిన విషయాన్ని స్థానికనాయకుల ద్వారా తెలుసుకొని బాధితులను పరామర్శించారు. తహశీల్దార్, తదితరులు వచ్చి నివేదిక తీసుకోవడం అయింది. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులను కోరామని చెప్పారు.

## అచ్చుతాపురంలో ప్రవచనం మహా జ్ఞానం సంపూర్ణం



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి:సనాతన ధర్మ ప్రబోధనా సమితి అచ్యుతాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అచ్చుతాపురం గ్రామంలో జనవరి వద్దు ఉగాది ముద్దు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు మహిళా భక్తులు గ్రామస్తులు పాల్గొని జనవరి వద్దు ఉగాది ముద్దు అనే నినాదంతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్రను సమితి ప్రధాన కార్యదర్శులు అక్షింతల రాజా,బత్తుల వెంకన్న బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబు మాట్లాడుతూ,తెలుగు వారు, భారతీయులు అందరూ ఉగాదినే నూతన సంవత్సరంగా జరుపుకోవాలని జనవరి ఒకటి నాడు నూతన సంవత్సరము అనేది మన సంప్రదాయం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వరసాల ప్రసాదు, కొత్తపల్లి ప్రసాదు,అమరా యతి రాజులు,నల్లల సంతోష్,కోలా దివాకర్,కొత్తపల్లి రాము,కొత్తపల్లి మురళి, కొత్తపల్లి సత్యనారాయణ,కందుల శ్రీరామారావు,పిల్లంగోరు పాపారావు,దోసపాటి సుబ్బారావు,కొరిపిల్లి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు బాధ్యతతో మొక్కలు నాటి పర్యావరణ హిత సమాజానికి కృషి చేయాలి:కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు




నెల్లూరు డిశంబర్ 2: వన్ సిటిజెన్, వన్ ట్రీ నినాదంతో ప్రతి పౌరుడు బాధ్యతతో మొక్కలు నాటి పర్యావరణ హిత సమాజానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా, జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం కృష్ణపట్నం పోర్టులో కాలుష్య నియంత్రణ మండలి, అదాని కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం సంయుక్తంగా చేపట్టిన వేయి మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తోలుత కృష్ణపట్నం పోర్టులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పోర్టు సిబ్బంది తో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి వేయి మొక్కలు నాటే కార్యక్రమంలో పోర్టు సిబ్బందితో కలసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 12 లక్షల 75 వేల మొక్కలు నాటాలని లక్ష్యం నిర్దేశించుకుని ఇప్పటికి ఆరు లక్షల పైగా మొక్కలు నాటామన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఒక్కరి చేత మొక్కలను నాటించాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో పర్యావరణ దుష్పరిణామాలను గమనించి ముందుగానే మొక్కలు నాటి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలని కోరారు. మానవాళి మనుగడకు మూలాధారమైన ఆక్సిజన్ శాతాన్ని పెంపొందించుటకు, కార్బన్డయాక్సైడ్ ను తగ్గించుటకు అందరూ తమ వంతు కృషి చేయాలన్నారు. హౌఅటవీ శాతాన్ని పెంపొందించుటకు, సకాలంలో వర్షాలు పడి పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండేందుకు ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాద్యతగా పాల్గొనాలన్నారు. అదాని కృష్ణపట్నం పోర్టులో ఓడల నుండి నేరుగా దిగుమతి చేసుకునే ప్రత్యేక మెరైన్ అన్ లోడింగ్ ఆమ్ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదాని కృష్ణపట్నం పోర్టు ప్రతినిధులు మేజర్ మోహిత్, గణేష్ శర్మ, అశోక్ కుమార్ మిశ్రా, కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్లు రాజశేఖర్, సుధారాణి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ సమర్పించిన మల్లాది విష్ణు

### సర్వ మానవాళి సంక్షేమం కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: మతసామరస్యానికి ప్రతీక అయిన రాజస్థాన్ రాష్ట్రంలోని పుణ్యధామం అజ్మీర్ షరీఫ్ ఖాజా బాబా దర్గాకు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు శుక్రవారం చాదర్ సమర్పించారు. వాంబే కాలనీలోని ఆస్థాన ఏ గరీబ్ నవాజ్ అజ్మీర్ షరీఫ్ ఖాజా బాబా ఆశ్రమం నిర్వాహకులు అజ్మీర్ యాత్రకు వెళుతున్న నేపథ్యంలో ఆశ్రమం పెద్దలకు ఆంధ్రప్రభ కాలనీలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు చాదర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలతో కలిసి సర్వ మానవాళి సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. రాష్ట్ర ప్రజల క్షేమం, సెంట్రల్ నియోజకవర్గ ప్రగతి కోసం పవిత్ర అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేయవలసిందిగా మత పెద్దలను కోరారు. అనంతరం మల్లాది విష్ణు ని మత పెద్దలు ఇస్లాం సంప్రదాయం ప్రకారం ఘనంగా సత్కరించారు. 60వ డివిజన్ వాంబే కాలనీ మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎండి ఇస్మాయిల్, షేక్ బాబు, అఫ్రోజ్, ముస్తఫా, షేర్ అలీ, షేక్ రహీం, జలీల్ ఖాన్, గౌస్, వైసీపీ నాయకులు బత్తుల దుర్గారావు, అలంపూరు విజయ్ కుమార్, దేవి రెడ్డి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల పురపాలక సంఘం చైర్మన్‌గా బోయ రఘురామిరెడ్డి



మాచర్ల ప్రజాపాలన ప్రతినిధి: మాచర్ల పురపాలక సంఘంనూతన చైర్మన్ గాబోయ రఘురామి రె డ్డి శుక్రవారం బాధ్యత లు స్వకరించారు. గ తంలో చైర్మన్ గా పని చేసిన తురక కిషోర్ ఆరోగ్య రీత్యా శెలవు లోకి వెళ్ళారు. ఈకా ర్యక్రమములో మాచర్ల నియోజకవర్గఎమ్మెల్యే పిన్నెల్లి రామకృ ష్ణారెడ్డి,వైసిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లా డుతూ మున్సి పాలిటీ అభివృద్ధి కి కృ షి చేస్తానని అన్నారు. బోయ రఘురామిరెడ్డి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం లోచైర్మన్ గా బాధ్యతలు స్వీకరిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డి సూచనమేరకు మున్సిపల్ అభివృద్ధికి పాటు పడతానన్నారు అనంతరం మున్సిపల్ శాఖ కమిషనర్ ఇవి రమణ బాబు సార ధ్యంలో సిబ్బంది కౌన్సి లర్లు, అభిమానులుత దితరులు ఘురామిరెడ్డిని పూలమాలలతో దుశ్శాలువలతో ఘనం గా సన్మానించారు.

## జయహో బిసి మహాసభకు పిలుపునిచ్చిన ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు డిసెంబర్ 7వ తేదీన విజయవాడలో జరగబోయే జయహో బిసి మహాసభలో మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. కావున బీసీ సోదరులు. సోదరీమణులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అందరూ వచ్చి బీసీ మహాసభ ను విజయవంతం చేయాలని కోరారు. మన సీఎం జగనన్న బీసీలకు ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చి వాళ్లని ఆర్థికంగా స్థిరపరిచిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది కేవలం ఒక జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని అన్నారు. బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్లాస్ కాదు, బీసీలు అంటే బ్యాక్ బోన్ లాంటి వారిని తెలిపిన గొప్ప వ్యక్తి మన జగనన్న. బీసీలకు ఉన్నత పదవులను ఇచ్చి సమాజంలో గొప్ప స్థానాన్ని కల్పించిన మహోన్నత వ్యక్తి ఎవరన్నా ఉన్నారంటే అది కేవలం ఒక్క జగన్మోహన్ రెడ్డి గారు మాత్రమే అని అన్నారు కావున డిసెంబర్ 7న విజయవాడలో జరిగే జయహో బీసీ మహాసభ అందరూ తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని కోరుచున్నాను ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు సుంకర వీరబాబు, వైసిపి టౌన్ కన్వీనర్ చింతల అనిల్ , గోకవరం ఎంపీటీసీ 4 తోలేటి రమ్యశ్రీ రాంప్రసాద్ కొలిపాకుల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ఇదేమి ఖర్మరా మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేసశన నరేంద్ర వర్మ .బాపట్ల పట్టణం చిల్లర గొల్లపలెం లో ఇదేమి ఖర్మరా మన రాష్ట్రానికి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు బోధనేతర పనులను రద్దు చేయడం సంతోషం: జువ్వా జ్ఞానేశ్వర్



గుంటూరు ప్రజాపాలన,ప్రతినిధి: పి.ఆర్.టి.యు గుంటూరు జిల్లా అధ్యక్షులు జువ్వా జ్ఞానేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సలివేంద్ర బాలసుందర్రావు లు కార్యకర్తలతో మాట్లాడుతూ , ముందుగా ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయస్సు 60 నుండి 62 కు పెంచడంపై తమ హర్షాన్ని వ్యక్తపరచడం జరిగింది. అందులకు కృషి చేసిన కృష్ణ, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ నియోజక వర్గం %మీాజ% , కల్పలత గారికి , వారికి సహకరించిన ముఖ్యమంత్రి వర్యులు , గౌరవనీయులైన శ్రీ జగన్మోహనరెడ్డి గారికి , విధ్యాశాఖ మంత్రి వర్యులు శ్రీ బొత్సా సత్యన్నారాయణ గారికి , విధ్యాశాఖ అధికారులకు అందరికీ పేరు , పేరునా ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది.అదేవిధంగా ఉపాధ్యాయులకు బోధనేతర పనులను కేటాయించకుండా , వాటిని తొలగిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం పై పూర్తి స్దాయిలో తమ హర్షాన్ని వ్యక్తపరచడం జరిగింది.ప్రధాన కార్యదర్శి సలివేంద్రం బాలసుంద్రావు మాట్లాడుతూ , ఉపాధ్యాయ సిబ్బంది ని పని సర్దుబాటు ప్రక్రియ తో పాటుగా , పదోన్నతి పొందిన వారికి తాత్కాలిక స్దానాలను కేటాయింపు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.రేషనలైజేషన్ ప్రక్రియ లో బాగంగా విధించిన నియమాలను మరొక సారి పునఃపరిశీలించాలని గౌరవ విధ్యాశాఖ మంత్రివర్యులు శ్రీ బొత్సా సత్యన్నారాయణ గారిని , సంబంధిత అధికారులను పత్రికా ముఖంగా కోరడం జరిగింది.

## మోహన్ సాయిని అభినందించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ డిసెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖే లో ఇండియా యూత్ గేమ్స్ కు సెలెక్ట్ అయిన పట్ట ణంలోని 2 వ వార్డ్ కు చెందిన పుప్పాల మోహన్ సా యి ని శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అభినందించిసత్కరించారుఈ సంద ర్భంగా పుప్పాల మోహన్ సాయి మాట్లాడుతూ మొ న్న జరిగిన సౌత్ జోన్ నేషనల్స్ లో రన్నింగ్ విభాగా నికి సంబంధించి గోల్డ్ మెడల్ వచ్చిందని , జూనియర్ నేషనల్స్ లో ఆరవ స్థానంలో నిలిచానని , డిస్టిక్ జూనియర్స్ అథ్లెటిక్స్ లో రన్నింగ్ విభాగంలో మొదటి స్థానంలో ఉన్నానని ఎమ్మెల్సీ నాకు ఎంతో సహక రించి , ఆర్థిక సహాయం అందజేసి ప్రోత్సహించారని క్రీడాకారుడు మోహన్ సాయి తెలిపాడు

## వ్యవసాయ భూముల రీసర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన రెవిన్యూ డివిజనల్ అధికారి



నకరికల్లు ప్రజాపాలన ప్రతినిధి(డిసెంబర్2):పల్నాడు జిల్లా,నకరికల్లు మండలం: చీమలమఱ్ఱి గ్రామములో వ్యవసాయ భూముల రీసర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పనులను శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి,సత్తెనపల్లి వారు శ్రీయుత తహశీల్దారు నకరికల్లు వారు ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పదకములో బాగముగా రాష్ట్రములో అత్యాదునిక సాంకేతిక పరిజ్ఞానముతో వ్యవసాయ భూముల రీ - సర్వే చేయబడుచున్నదని,ఇప్పటికే చీమలమఱ్ఱి గ్రామములో డ్రోన్ పరికరము ద్వారా గ్రౌండ్ కంట్రోల్ పాయింట్ లు తీసుకొని యున్నామని ,ప్రస్తుతము సర్వే ఆఫ్ ఇండియా వారిచే ఆర్తో రేక్టిఫైడ్ ఇమేజ్ లు గ్రామానికి వచ్చి యున్నాయని,వాటి ఆదారము గా గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ జరగనున్నదని,మరియు రోవర్ ద్వారా ప్రతి రైతు యొక్క భూ కమతముల యొక్క పాయింట్స్ తీసుకోవడం జరుగుతుందని, కనుక ఈ విషయములో చీమలమఱ్ఱి గ్రామములో వ్యవసాయ భూములు గల భూ యజమానులు అందరు సంబందిత భూ యాజమాన్య హక్కు పత్రములతో సర్వే చేయు సమయములో పాల్గొని రెవిన్యూ మరియు సర్వే సిబ్బందికి సహకరించవలసినదిగా తెలిపియున్నారు.మరియు గ్రామా సర్వేయర్లు కు రీసర్వే చేయు విషయములో పలు సూచనలు చేసినారని మీడియా వారికి తెలియజేయడ మైనది.

## క్రీడాకారిణులను అభినందించిన టిడిపి జాతీయ కోశాధికారి మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట డిసెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి:ఎన్టీఆ ర్ జిల్లా విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిన్న జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో జగ్గయ్యపేట నియోజకవర్గం కబడ్డీ జట్టు ప్రథమ స్థా నాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గెలుపొం దిన క్రీడాకారులు గోలి శిరీష, కోమరగిరి రమ్య, గుగు లోతు ఉష, భూక్య భారతి లు మాజీ శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో వారిని మ ర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగాతాతయ్య వారిని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు చేరుకో వాలని అభినందించారు

# కామ్రేడ్ నాగరత్నం కు విప్లవ జోహార్లు!

రాజమహేంద్రవరం, ప్రజా పాలన ప్రతినిధి: కామ్రేడ్ నాగరత్నం 2020 నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. శుక్రవారం తుది శ్వాస విడిచారు. కామ్రేడ్ నాగరత్నం ఇంటర్ చదువుతున్నప్పుడు విప్లవ రాజకీయాల వైపు ఆకర్షితరాలైనారు. పిడిఎస్యులో చురుకుగా పనిచేశారు. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ లో పని చేస్తూ సహచర విప్లవ ప్రజా సంఘు నాయకుడు వెంకట్ నాయుడు, ఆమె ఆదర్శ వివాహం చేసుకున్నారు. వారికి ఇరువురు కుమార్తెలు టాన్య, ప్రగతి. వారిరువురికి వివాహాలు అయినాయి. ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేశ్వర్లుకు ఆమె స్వయాన చెల్లి. ఆమె మరో అన్న జెడి రాజు 2020 సెప్టెంబర్ 9న కరోనాతో మరణించారు. ఆయన కూడా పార్టీలో పని చేశారు.నాగరత్నం మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడారు. భూమిలేని నిరుపేదల కోసం దున్నేవానికి భూమి దక్కాలని పోరాడారు. కోరుకొండ, సీతానగరం, గోకవరం, రంపచోడవరం, దేవీపట్నం, మారేడుమిల్లి, అడ్డతీగల, వై రామవరం, పెద్దాపురం, జగ్గంపేట తదితర ప్రాంతాల్లో సాగిన భూ పోరాటాలలో పాల్గొన్నారు. రాజమండ్రిలో ప్రసిద్ధి చెందిన పొగాకు నారుమళ్ళ కూలీల వేతనాల కోసం సుదీర్ఘకాలం సాగిన పోరాటంలో ఆమె పాల్గొన్నారు.నెల్లిమర్ల జూట్ మిల్ కార్మికుల పై పోలీస్ కాల్పులకు నిరసనగా రాజమండ్రి లో మిలిటెంట్ గా రాస్తారోకో చేసి అరెస్ట్ అయి, రాజమండ్రి సెంట్రల్ జైలు కు వెళ్లారు. విద్యార్థి దశమించి, మరణించేవరకు కూడా ఆమె విప్లవ రాజకీయ వైపే నిలబడ్డారు. ఆమె తన కోసం, తన స్వార్థం కోసం కాకుండా, ప్రజల కోసం, సమ సమాజం కోసం, దోపిడీ పీడన లేని వ్యవస్థ కోసం రాజీ లేకుండా పోరాడి, తుది శ్వాస విడిచారు. నాగరత్నంకు విప్లవ



జోహార్లు, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బ్రోచర్ ఆవిష్కరణలో ఓ ఎన్ జి సి అసెట్ మేనేజర్, ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ అమిత్ నారాయణ్

రాజమహేంద్రవరం, ప్రజా పాలన ప్రతినిధి: గేటెడ్ కమ్యూనిటీలో ఇల్లు కొని కట్టుకోవడం వల్ల అనేక ప్రయోజనాలతో సుఖవంతగా జీవించవచ్చునని ఓ ఎన్ జి సి అసెట్ మేనేజర్, ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ అమిత్ నారాయణ్ తెలిపారు. గురువారం రాజమహేంద్రవరం హైవే కు అనుకుని మారుతీ సర్వీస్ వెనుక ఆయిల్ మెన్ మ్యూచువల్ కో.ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ( ఓ ఎన్ జి సి ) కాలనీ అధ్యక్షులు డి ఎం ఆర్ శేఖర్ అధ్యర్యంలో మిల్లేనియా పేరుతో నిర్మాణం కాబడుతున్న గేటెడ్ కమ్యూనిటీ బ్రోచర్ ప్రారంబోత్యవానికి ముఖ్యఅతిథిగా ఓ ఎన్ జి సి అసెట్ మేనేజర్, ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ అమిత్ నారాయణ్, అతిధులుగా గైల్ జనరల్ మేనేజర్ రావు, ఏ పి



ఈ పి డి సి ఎల్ డైరెక్టర్ ఆపరేషన్స్ రమేష్ ప్రసాద్, డి ఎమ్ అండ్ హెచ్ ఓ, డాక్టర్లు విచ్చేసి బ్రోచర్ను ఆవిష్కరించారు. కేనన్ కన్స్ట్రక్షన్ నిర్వాహకులు సందీప్ అధ్యర్యంలో అందంగా గేటెడ్ కమ్యూనిటీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమిత్ నారాయణ మాట్లాడుతూ గేటెడ్ రెసిడెన్షియల్ కమ్యూనిటీలు లక్షలాది మంది గృహ అవసరాలను తీరుస్తున్నాయన్నారు. డి ఎం ఆర్ శేఖర్ అధ్యర్యంలో నిర్మాణమయ్యే ఈ నివాస గృహాల్లో ఉండే వారికి సుఖవంతమైన జీవనంతో పాటు, చక్కని ప్రకృతితో పాటు రక్షణ ఉంటుందన్నారు. సొసైటీ ప్రసిడెంట్ డి ఎమ్ ఆర్ శేఖర్ మాట్లాడుతూ అందరి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అద్భుతమైన ప్రాజెక్టును కలగని రాజమండ్రిలో ఎక్కడలేని విధంగా ఒకే గేటెడ్ కమ్యూనిటీ నిర్మాణం చేయాలనుకుని తాము ముందుగా హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకుని అందులో మిడిల్ క్లాస్ ఉద్యోగుల కోసం అన్ని సౌకర్యాలు ఉండేలా నిర్మాణం సౌకర్యాలు ఉండేలా కేనన్ కన్స్ట్రక్షన్ ద్వారా నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. దీని డవలప్మెంట్ కోసం ఓ ఎన్ జి సి ఉద్యోగులే కాకుండా గెయిల్, విద్యుత్, ఇతర ఉద్యోగులతో పాటు డాక్టర్లకు, ఈ గేటెడ్ కమ్యూనిటీలో అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. కేనన్ కన్స్ట్రక్షన్ నిర్వాహకులు సందీప్ మాట్లాడుతూ డి ఎమ్ ఆర్ ఆశయ సాధన మేరకు గేటెడ్ కమ్యూనిటీలో 24 గంటలూ ప్రవేశ ద్వారం వద్ద కాపలాగా ఉండే భద్రతా సిబ్బందితో పాటు, గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్ హౌస్లు, స్విమ్మింగ్ పూల్స్, కమ్యూనిటీ హాలు, ప్లే గ్రౌండ్లు, స్పోర్ట్స్ క్లబ్ తో పాటు గెస్ట్ హౌస్ మొదలైన సౌకర్యాలు ఉండేలా నిర్మాణం చేపడుతున్నామన్నారు. గేటెడ్ కమ్యూనిటీలోనివాసం ఉండే ఉండే సభ్యుల కోసం మంచి రోడ్ నిర్మాణంతో పాటు పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ఏదైనా సాధారణ హౌసింగ్ ప్రాజెక్ట్ ఒకే విధమైన సౌకర్యాలను కలిగి ఉన్నప్పటికీ, గేటెడ్ కమ్యూనిటీలలో సౌకర్యాల నాణ్యత మరియు ప్రమాణాలతో ఈ నిర్మాణం జరుగుతుందన్నారు. మరోవైపు మరింత ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ ప్రాంగణంలో హై-ఎండ్ రెస్టారెంట్లు, కేఫ్లు, షాపింగ్ కాంప్లెక్స్లు, పిల్లల ఆట స్థలం, స్పా, క్లినిక్లు మొదలైనవి ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ మెన్ సొసైటీ ఉదోగులతో పాటు, డాక్టర్లు, వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు 2022లో రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల విద్యార్థులకు మొదటి, ద్వితీయ బహుమతులు



రాజమహేంద్రవరం, ప్రజా పాలన ప్రతినిధి:ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్లో గురువారం నాడు యువజన సర్వీసుల శాఖ మరియు సెట్రాజ్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో జరిగిన యువజనోత్సవాలు 2022లో రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల విద్యార్థులు జానపద గీతాల బృంద గానం పోటీలో మొదటి బహుమతిని ఎస్. దేవిక, ఎస్. అనూష, వి. జ్ఞానేశ్వరి, జె. ప్రియ, వి. భువనేశ్వరి దేవి, వెస్ట్రన్ డాన్స్ సోలో పోటీలో ద్వితీయ బహుమతిని కె. రుతిక, ఫాన్సీ డ్రెస్ సోలో పోటీలో ద్వితీయ బహుమతిని గుమ్మడి భవాని గెలుచుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య తెలిపినారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సత్య సౌందర్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఇటువంటి కళలలో కూడా ప్రతిభ చూపించినప్పుడే వారి యొక్క మానసిక ధైర్యం పెరుగుతుందని తద్వారా దేనినైనా సాధించుకునే స్వభావం విద్యార్థులలో కలుగుతుందని చెబుతూ వీరిని స్ఫూర్తిగా మిగిలిన విద్యార్థులు తీసుకొని వారికి నచ్చిన కళలలో ప్రతిభ కనపరచాలని మిగిలిన విద్యార్థులకు సూచించారు. ఈ పోటీలకు విద్యార్థులను ప్రోత్సహించి, తయారుచేసి, ప్రదర్శనకు తీసుకువెళ్లి విద్యార్థులకు బహుమతులు వచ్చినట్టు చేసిన కళాశాల ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. జి. లక్ష్మీ ప్రవీణని ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఈ విధంగా విద్యార్థులను ప్రోత్సహించి పోటీలకు పంపుతున్న కళాశాల ప్రిన్సిపాల్ కి మరియు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపినారు. వివిధ సంస్థలు నిర్వహించే పోటీల్లో పాల్గొనడం వల్ల అక్కడికి వచ్చిన విద్యార్థులతో చర్చించడం వల్ల మనోవికాసం కూడా మాకు కలుగుతుందని బయటి ప్రపంచంలో ఏమి జరుగుతుందో తెలుసుకుంటున్నామని అన్నారు.

## ఊనగట్ల లోగడప గడపకు మన ప్రభుత్వం



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు:తూర్పు గోదావరి జిల్లా చాగల్లు మండలం ఊనగట్ల గ్రామంలో 69 వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో హోం శాఖ మాత్యులు తానేటి వనిత పాల్గొనడం జరిగింది. గ్రామంలోని అవ్వా తాతలతో ఆప్యాయంగా మాట్లాడుతూ, వారి బాగోగులు, పెన్షన్ వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్ కోసం ఆఫీసుల చుట్టూ తిరిగేవాళ్ళమని.. సీఎం జగన్ పాలనలో మాత్రం ఒకటవ తేదీ నాడే టక్కున సచివాలయ సిబ్బంది ఇంటికి వచ్చి పెన్షన్ అందిస్తున్నారని వృద్ధులు తెలిపారు. సీఎం జగన్ ఇస్తున్న పెన్షన్ తమకు ఆధారంగా ఉందని అవ్వాతాతలు ఆనందంగా హోంమంత్రి వర్యుల ని ఆశీర్వదించి ,వివరించారు. అదేవిధంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి హోంమంత్రి తానేటి వనిత లబ్ధిదారులకు వివరించారు.

## 'రాష్ట్రానికి ఇదేమి ఖర్మ' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. డిసెంబర్ 2 (ప్రజా పాలన ప్రతినిధి): వైసీపీ ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలతో ప్రజల భవిష్యత్తు అంధకారంగా మారిన తీరును తెలియజేస్తూ టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టే 'రాష్ట్రానికి ఇదేమి ఖర్మ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు.స్థానిక రామిరెడ్డిపేట క్లస్టర్,యూనిట్ ఇన్చార్జీలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 45 రోజుల పాటు రాష్ట్రానికి ఇదేమీ ఖర్మ కార్యక్రమం నరసరావుపేట నియోజకవర్గంలో కొనసాగుతుందని తెలిపారు.సీఎం జగన్ రెడ్డి ప్రభుత్వ ఆరాచకాలను ఎండగడుతూ,ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను వివరిద్దామన్నారు.వైసీపీ పాలనలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదన్నారు.ప్రజల పై పన్నుల భారం మోపుతూ ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తోందని మండిపడ్డారు.సంక్షేమ పథకాల్లోనూ కోతలు విధిస్తూ అర్హులైన పేదలకు అన్యాయం చేస్తోందన్నారు.పార్టీ నిర్దేశించిన ప్రకారం ఇదేమీ ఖర్మ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, క్లస్టర్,యూనిట్ ఇంఛార్జీలు వాళ్లకు కేటాయించిన గ్రామాల్లో,వార్డులో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,క్లస్టర్,యూనిట్,బూట్ ఇంఛార్జీలు పాల్గొన్నారు.




ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 03, డిసెంబరు 2022

## ఈ అప్పుల బాగోతం కేంద్రం కంటపడదా?

ఢిల్లీలో చలిపెడుతున్నా పరవాలేదు, అప్పు మాత్రం కావాల్సిందే అంటూ, ఆంధ్రా ఆర్థిక మంత్రి, కార్యదర్శితో సహా నిర్మలాసీతారామన్ గారి ముందు మళ్ళీ హాజరయ్యారు. నవంబరు నెలాఖరు, డిసెంబరు మొదటి మంగళవారాల్లో, మీరు ఆంధ్రా అప్పు పుట్టేలా రిజర్వ్ బ్యాంకులో అనుమతించకపోతే, రాష్ట్రాన్ని నడపలేము మహాప్రభో అంటూ ఆంధ్రా ఆర్థిక శాఖ సారథులు ఢిల్లీలో కాచుకొని ఉన్నారు. అసలు రాష్ట్రంలో ఏమి జరుగుతోంది? ఆంధ్ర ప్రదేశ్?లో నిజంగానే డబ్బులు లేవా? ప్రభుత్వానికి పన్నులు రావటం లేదా? ఆ మేరకు రాష్ట్రంలో ఉత్పత్తి, క్రయ విక్రయాలు జరగటం లేదా? మరి అక్టోబరు కాగ్ నివేదికలో గత 2021-22సంవత్సరం ఆరు నెలల ఆదాయం రూ.64,871కోట్లతో పోలిస్తే ఈ సంవత్సరం ఆరు నెలల ఆదాయం రూ.72,958కోట్లు ఉన్నదని, అంటే మొత్తం రూ.8000కోట్లు పెరిగిందని చెప్తోంది!? కేంద్ర పన్నుల వాటా ఆదాయం మూడు వేల కోట్లు, జీఎస్టీ ఇంకో మూడు వేల కోట్లతో ఇది సాధ్యం అయిందని చెప్తోంది. అదే కాగ్ తన రిపోర్టులో గత ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ మార్కెట్ నుంచి రూ.39,933కోట్ల అప్పు తీసుకొంటే, ఈ సంవత్సరం సెప్టెంబరు దాకా రూ.49,278కోట్లు అప్పు చేసిందని కూడా చెప్తోంది. అంటే గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఆరు నెలల్లోనే, రూ.17,000 కోట్ల అదనపు ఆదాయం వచ్చిందని కాగ్ చెప్తోంది. మరి ఈ అప్పుల బాధేంటి? ఢిల్లీకి వెళ్లి ఆర్థిక మంత్రి దగ్గర వేచివుండటం, వేడుకోవటం ఏంటి? అసలు రాష్ట్రం ఈ డబ్బులన్నీ ఏం చేస్తోంది? ఇది కాకుండా కేంద్రానికి చెప్పకుండా చేసిన ఎక్సైజ్ అప్పులు, కార్పొరేషన్ అప్పులు వగైరాలు. ఇంత డబ్బులున్నా ఈ అప్పుల ఖర్మేంటి రాష్ట్రానికి?ఆంధ్రా ప్రభుత్వం ఆరు నెలల్లో రూ.49,263.34కోట్ల మార్కెట్ అప్పులు చేసిందని సెప్టెంబరు కాగ్ నివేదిక చెబుతున్నది. కానీ తొమ్మిది నెలల్లో, అంటే డిసెంబరు నెలాఖరు దాకా, కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన అప్పు పరిమితి రూ.43,803కోట్లు మాత్రమే. మరి ఆరునెలల్లో ఆరువేల కోట్లు అదనంగా ఎలా అప్పు చేసారు? ఏమి ఖర్చు పెట్టారు? నిజానికి పెద్ద రహస్యం ఏమీ లేదు. కార్పొరేషన్ల నుంచి ఎక్సయిజ్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి దాదాపు తొమ్మిది వేల కోట్ల పైచిలుకు అప్పులు చేశారు. ఆ అప్పులను కేంద్రానికి చూపలేదు. ఎందుకు చూపలేదని కేంద్రం అడగలేదు. అలా సాగిపోతోంది అంతే!ఆరు నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వానికి రూ.17వేల కోట్లు అదనపు ఆదాయంగా వచ్చింది అని కాగ్ చెప్పింది కదా. మరి రాష్ట్రంలో అభివృద్ధి ఎందుకు పడకేసింది? ప్రతి రాష్ట్రం తన ఆదాయంలో కనీసం 25శాతం భవిష్యత్తు పెట్టుబడుల మీద పెడితేనే రాగల కాలంలో అధిక ఆదాయం సాధ్యం అవుతుంది. కాగ్ నివేదిక ప్రకారమే చూసుకొంటే గత ఆర్థిక సంవత్సరంలో రూ.6,419కోట్ల పెట్టుబడి ఖర్చు పెడితే, ఈ ఆర్థికంలో కూడా అంతే (రూ.6,829కోట్లు) ఖర్చు పెట్టారు. దీనిలో కూడా ఆదాయం ఆర్జించే ఎకనామిక్ సెక్టార్ లో రూ.4215కోట్లు మాత్రమే పెట్టుబడి పెట్టారు. మరి మిగతా ఆదాయం ఏమవుతోంది? చెత్త మీద కూడా బలవంతపు పన్ను వసూలు చేసే స్థితికి ఎందుకొచ్చాం? ఆరు నెలల్లో హైకోర్టు పలుమార్లు చెప్పినా ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు ఎందుకు ఇవ్వటం లేదు? పంచాయితీలకు కేంద్రం ఇచ్చిన సొమ్ములు కూడా తీసేసుకొంటున్నారు? రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్నమైన స్థితిలో ఉన్నాయి. మూడున్నరేళ్లుగా రోడ్లు వేయలేదు. కొత్తగా చేపట్టిన ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా లేదు. పోలవరం సరేసరి, 2024 లోపల కట్టలేమని దాదాపు తేల్చేసారు. అమరావతి రాజధానిని ఒక పదివేల కోట్లు ఉంటే పూర్తి చెయ్యవచ్చు, కానీ డబ్బులు లేవంటారు. అమరావతి %--% అనంతపూర్ రహదారి కాగితాల్లోనే ఉంది. అమరావతిలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కట్టిన సచివాలయంలోనే అసెంబ్లీలు పెట్టుకొంటూ గడిపేస్తున్నారు. అప్పుడు కట్టిన హైకోర్టే. పోనీ వైజాగులో ఏమన్నా చేసారా అంటే ఋషి కొండను తవ్వేయడం తప్పించి ఏమీ చేయలేదు. పైగా అక్కడ ఉండే పలు ప్రభుత్వ ఆస్తులు అప్పుల హామీ కోసం తనఖా పెట్టారు. రాయలసీమపై ఏమైనా ప్రత్యేక ప్రేమ చూపిస్తున్నారా అంటే అదీ లేదు. ఉక్కు ఫ్యాక్టరీ అసలు మొదలే కాలేదు. కేంద్ర రైల్వే శాఖేమో తమకు రాష్ట్రం మ్యాచింగ్ ఫండ్స్ ఇవ్వనందుకే రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు వెనుకబడ్డాయని చెప్తోంది. ఆక్వా పరిశ్రమ తప్ప, వ్యవసాయం తీవ్రంగా దిగజారిపోతోంది. ఉద్యోగులకు పీఆర్సీలు అతితక్కువ ఇచ్చారు. డీఏ బకాయిలు కొండల్లా పేరుకుపోయాయి. ఒకటి అరా చిన్న పరిశ్రమలు తప్ప, పెద్ద ఎత్తున పరిశ్రమలూ రాలేదు. అయిదు వందల ఇంజినీరింగ్ కాలేజీల్లోంచి లక్షా నలభై వేల మంది, మేనేజ్ మెంట్ కాలేజీల్లోంచి ఇరవై వేల మంది విద్యార్థులు ప్రతి ఏటా బయటికి వస్తారు. డిగ్రీ, ఇతర విభాగాలు అదనం. వీళ్ళందరికీ ఉపాధి చూపించాల్సిన బాధ్యత రాష్ట్రానిదే కదా. సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు అన్నాడు నెహ్రూ. అదెంత నిజమో, వాటితో పాటుగా ఈ రోజు ఉద్యోగ అవకాశాలు కల్పించే పెద్ద కంపెనీలు అంతే అవసరం. ఉపాధి కావాలంటే, పరిశ్రమలు రావాలి. పరిశ్రమలు ఆంధ్రాని ఎంచుకోవాలి అంటే, ఇప్పుడు రాష్ట్రాల మధ్య ఉన్న పోటీలో, అత్యున్నత స్థాయి మౌలిక సౌకర్యాలను కల్పించాలి. ఉపాధి దొరికితే, జీవనోపాధులు కల్పిస్తే, ఆ డబ్బులు ఇక్కడే మన రాష్ట్రంలోనే ఖర్చు పెడితే, ఆదాయం అదే వస్తుంది.ఆరు నెలల్లో రూ.17,000 వేలకోట్లు ఆదాయం వస్తే కూడా, రెవెన్యూలోటు 240 శాతం ఎందుకు ఉంది? అంటే ఆదాయాన్ని మించి రోజు వారీ ఖర్చు అంత మేరకు పెరిగింది. మౌలిక సౌకర్యాలపై ఏ మాత్రం దృష్టి పెట్టలేదు! కారణమేంటో తెలుసా? ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా కొన్ని ఎంపిక చేసిన స్కీములకు డైరెక్ట్ బెనిఫిట్ బదిలీ కింద డబ్బును ప్రజలకు బదిలీ చేయటం. ఇదో గొప్ప అన్నట్టు ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. మరి దేశంలో ఏ రాష్ట్రమూ ఈ విధంగా తన ఆదాయాన్ని మించి నూరు శాతం పైగా అప్పు చేసి, ఇలా తలా కొంచం అప్పుడప్పుడు ఇచ్చే ప్రక్రియ ఎందుకు చేయటం లేదు? మధ్య దళారీలని నివారించడానికి డైరెక్ట్ బెనిఫిట్ బదిలీ కొత్తదేమీ కాదు. కానీ రాష్ట్ర స్వంత రెవెన్యూ కంటే వంద శాతం ఎక్కువగా, అధిక వడ్డీరేట్లతో అప్పులు చేసి ప్రజలకు కొంత మొత్తంలో డబ్బులు పంచే ఆర్థిక విధానం మన దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడా లేదు. ఎవరైనా ప్రశ్నిస్తే, 'ప్రజలకు డబ్బులు ఇస్తే మీకు నష్టమేమిటి, ఇవ్వద్దా?' అంటూ సెంటిమెంటుతో అలా అడిగినవారివైపు ప్రజలను ఎగదోస్తున్నారు. జీడీపీలో 4 శాతం అప్పు సౌలభ్యం రాష్ట్రాలకు ఇచ్చింది సమ్మిళిత అభివృద్ధిలో ఏర్పడే లోటును పూడ్చుకోవడం కోసం. అంతే కానీ, డబ్బులు ఇలా పంచడానికి కాదు.లేదూ, మాది కొత్త ఆర్థిక విధానం, ఇష్టం వచ్చినంత అప్పులు చేస్తాం, మౌలిక సౌకర్యాలను పట్టించుకోం, పరిశ్రమల గురించి ఆలోచించం, వ్యవసాయం వైపు చూడం, ఉద్యోగాలను సృష్టించే ప్రణాళికలు మాకు పట్టవుబీ మాక్కావాల్సిందల్లా ఉన్న డబ్బులను కొంతమంది ప్రజలకు బదిలీ చేసి ఓట్లు రాబట్టడమే అంటారా... కేంద్రం ఖచ్చితంగా పట్టించుకోవాల్సిన పరిస్థితిలో ఇప్పుడు మన రాష్ట్రం ఉంది.

# బిసిల్లారా నిద్రలేవండి.. నష్టం జరగకముందే మేల్కొనండి..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ఆంధ్రకు చెందిన 26 బీసీ కులాలను తెలంగాణ రాష్ట్ర బీసీల లిస్టు నుండి తొలగించింది.ఆ కులాలు తెలంగాణ లో అందుకు లేకపోవడమే కారణం. 1970 లో అనంత రామన్ కమిషన్ ఈ కులాలు ఏపి జిల్లాల్లో ఉన్నాయో పేర్కొని ఆ జిల్లాల్లో బీసీలు గా గుర్తించింది. ఆ జిల్లాలు ఆంధ్ర ప్రాంతానివి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఆ26 కులాలు తెలంగాణ కు సంబధించినవి కావు కనుక వాటిని తెలంగాణ లిస్టు నుండి తొలగించడం జరిగింది. తద్వారా తెలంగాణ బీసీల అవకాశాలు మొదటిసారి మొత్తం తెలంగాణ వారికే లభించాయి. మెడికల్ ఇంజనీరింగ్ పిజీ కోర్సుల్లో 60 ఏళ్లు తర్వాత మొదటిసారి తెలంగాణ బీసీలు తమ వాటాను పూర్తిగా తావే పొందగలిగారు. గత 60 ఏళ్లలో తెలంగాణ ప్రాంత విద్య ఉద్యోగ అవకాశాలను ఆంధ్ర ప్రాంతం వారు ఆక్రమిస్తూ వచ్చారు. అలా ఆంధ్ర బీసీలు ఎస్సీలు కూడా తెలంగాణ బీసీల హక్కులు అవకాశాలను ఆక్రమించారు. అలా ఆక్రమించి హైదరాబాద్ తదితర ప్రదేశాల్లో నగరాల్లో ఉద్యోగాలు చేసి స్థిర పడ్డారు. ఇపుడు తమ పిల్లలకు కూడా తెలంగాణ ప్రాంత బీసీ అవకాశాలు కావాలంటున్నారు. . ఆరు దశాబ్దాలుగా తెలంగాణ బీసీల ఇవకాశాలను గుంజుకొని అనుభవించడమే కాకుండా ఇంకా ఆ అవకాశం కావాలని కోరుతున్నారు. తెలంగాణ ప్రజా ప్రతినిధులపై బీసీ కమిషన్ పై ఒత్తిడి తెస్తున్నారు. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ను నివేదిక కోరింది. నేను తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ చైర్మన్ గా దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాను. తెలంగాణ లో ఆంధ్రకులాలకు బీసీ రిజర్వేషన్లు కలిపించేదైతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఫలితమేమిటి? సమైక్య రాష్ట్రంలో జరిగినట్టే అంతర్గత వలసలు , ఆక్రమణలు ఆధిపత్యం కొనసాగుతాయి. సామాజికంగా విద్యా పరంగా చారిత్రక పరిణామాల వల్ల వెనక బడిన తెలంగాణ బీసీల అవకాశాలను ఒకటి రెండు తరాలు ముందు ఎదిగి విద్యా వంతులై ఉద్యోగులై స్థిరపడిన ఆంధ్ర బీసీ వర్గాలు లాక్కొన్నారు. ఇంకా లాక్కోవాలని చూస్తున్నాయి. ఇప్పటికే దశాబ్దాలుగా తెలంగాణ బీసీల అవకాశాలు కొల్ల గొట్ట పడ్డాయి. ఇపుడు వారిని తెలంగాణ లో బీసీలుగా గుర్తిస్తే తెలంగాణ బీసీలకు తీరని అన్యాయం జరుగుతుంది. 26 కులాల వారు ఆంధ్రకు చెందిన కులాలు. తెలంగాణ లో బీసీలుగా గుర్తించాలని ఎందుకు అడుగుతున్నారు? వీరుఆంధ్రలో బీసీలే గదా! మరి తెలంగాణ లో ఎలా స్థిర పడ్డారు? సమైక్య రాష్ట్రం లో వచ్చి విద్య ఉద్యోగాలు ఆక్రమించి స్థిర పడ్డారు. ఇలా స్థిర పడిన వారితో గ్రామీణ ప్రాంతాల్లో వున్న తెలంగాణ పేద బీసీలు పోటీ పడలేరు. వారికున్న సౌకర్యాలు అవేర్ నెస్ తెలంగాణ గ్రామీణ బీసీ సామాజికవర్గానికి ఉండే అవకాశం లేదు. తెలంగాణ బీసీలు జాబితాలో చేర్చితే ఇబ్బడి ముబ్బడిగా ఇంకా ఆంధ్ర నుండి వేసేసి వస్తూ తెలంగాణ బీసీల అవకాశాలు ఆక్రమిస్తూనే ఉంటారు.అందువల్ల తెలంగాణ బీసీల హక్కులు అవకాశాలు హరించే ఆక్రమించే నోటికాడి అన్నాన్ని గుంజుకొని తినే అవకాశం 26 ఆంధ్రాబీసీ కులాలకు కల్పించవద్దని కోరుతున్నాము.ఆంధ్రా బీసీ లకు తెలంగాణ లో ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంది. దానిలో తమ అవకాశాలు సాధించుకోవాలి. . ఒక లెక్క ప్రకారం తెలంగాణ లో బీసీ ఎస్సీ ఎస్టీ కాని ఇతర కులాలు 11 శాతమే గనుక అందులో పేదలు 30 శాతమే అనగా 3-4 శాతమే . 10 శాతం చాలా ఎక్కువ. గనుక 10 శాతం %జుఔ% లో విస్తారమైన అవకాశం ఉంది.కనుక 26 ఆంధ్ర బీసీ కులాలకు 103 వ రాజ్యాంగ సవరణతో కొత్త అవకాశాలు ఏర్పడ్డాయి. 54 శాతం ఉన్న బీసీ లకు 27 శాతం కేంద్రంలో 29 శాతం మాత్రమే రాష్ట్రంలో రిజర్వేషన్లు న్నాయి. బీసీలకు జనాభా ప్రకారం 54 శాతం చేరుకునే విధంగా కనీసం బీసీలలో పేదలు 70 శాతం అనుకుంటే 44 శాతం రిజర్వేషన్లు ఉండాలి. మురళీధర్ రావు కమిషన్ నివేదికను 103 వ రాజ్యాంగ సవరణ కరక్టే అని సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి కొత్త వెలుగు ప్రసరింప జేసి 44 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచడం అవసరం.

బీసీల్లారా! నిద్ర లేవండి! నష్టం జరిగక ముందే ముందే మేల్కొనండి. గొంతెత్తండి! అడుగు ముందుకు వేయండి. కదం కదం కలపండి. !

26 కులాల ఆంధ్రా బీసీల్లారా!

ఆంధ్రా బీసీలు గోబ్యాక్ అని నినాదం ఇచ్చే పరిస్థితి తేకండి!

తెలంగాణ లోని సకల బీసీ కులాల్లారా!

మరోసారి మోసం పోకండి!

తెలంగాణ తెచ్చుకున్న ఫలాలను మంది పాలు కానీయకండి!

తెలంగాణ బీసీ కమిషన్ కు మీ సంఘాల ద్వారా నిర్ణీత ఫార్మాట్లలో మీ రు 26 కులాలను తెలంగాణ బీసీల జాబితాలో చేర్చడానికి పూర్తి వ్యతిరేకం అని రాతపూర్వకంగా సమర్పించండి. మన పిల్లల భవిష్యత్తు రక్షణకు ఉద్యమించండి.



బి ఎస్ రాములు
సామాజిక తత్వవేత్త
తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ చైర్మన్.

# ఏ వెలుగులకు ఈ ప్రస్థానం?

జాతీయస్థాయిలో సహకార రంగంలో పేరు ప్రఖ్యాతులు పొందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంఘం (సెస్) ఇటీవల 54వ సంవత్సరంలో అడుగు పెట్టింది. తెలంగాణలో విద్యుత్తు సహకార రంగంలో ఉన్న ఈ ఏకైక సంస్థ మూడు పువ్వులు ఆరుకాయలుగా అలరారుతున్నది. కానీ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి చేయూత అందకపోవడం శోచనీయం. రాజన్న సిరిసిల్ల జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి తారక రామారావు ఈ సంస్థపట్ల శ్రద్ధచూపకపోవడం సహకారవాదులను ఆలోచనలో పడవేస్తున్నది. ప్రస్తుతం సహకార సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు జరుగుతున్న వేళ రాజకీయ క్రీడలో సెస్ బలిపశువు కానుందేమోనన్న సందేహం కలుగుతోంది.సంస్థను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టే ప్రయత్నం ఒకటి తెర వెనుక జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన విద్యుత్ బకాయిలు సకాలంలో సంస్థకు మంజూరు చేయకపోవడం, ఒకవేళ మంజూరు చేసినా బ్యాంకులో ఫ్రీజ్ చేయడం, సంస్థకు రావలసిన వ్యవసాయ విద్యుత్ బకాయిలను ఎన్పీడీసీఎల్ వరంగల్ కంపెనీకి సర్దుబాటు చేయకపోవడం, శాసనసభ్యుల కోటాలో కన్స్ట్రక్షన్ పనులకు క్రెడిట్ లెటర్ ఇచ్చి నిధులు కేటాయించకపోవడం, అవినీతి ఉన్నతాధికారులను పెంచిపోషించడం వంటివి అనేకం జరుగుతున్నాయి. సంస్థలో జరుగుతున్న కార్యకలాపాలు మంత్రిగారికి తెలవకుండా జరుగుతాయని భావించలేం. సంస్థ పనితీరుకు సంబంధించి గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ బి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఒక అధ్యయనం జరిగింది. సహకార రంగంలో ఈ సంస్థ వినియోగదారులకు అందించే సేవలపై మూడునాలుగు ఎంఫిల్ అధ్యయనాలు జరిగాయి. నాటి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డు పరిధిలోనూ ఒక తులనాత్మక అధ్యయనం జరిగింది. వీటన్నిటి ద్వారా సంస్థ యశస్సు జాతీయస్థాయిలో ద్విగుణీకృతం అయింది. నేటికీ సంస్థ ఉద్యోగులు పగలు రాత్రి శ్రమించి వినియోగదారులకు చక్కని సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల ద్వారా జిల్లా కలెక్టర్ను పర్సన్ ఇంచార్జిగా నియమిస్తూ, సహకార సంఘాల ఎన్నికల అథారిటీ ఆధ్వర్యంలో ఈ సంస్థ ఎన్నికల నిర్వహణకు సిద్ధపడుతున్నది. ఇటీవల రాష్ట్రమంత్రి తన అనుంగు అనుచరుడు అయిన ఒక స్థానిక నాయకుడిని సెస్ పాలకవర్గంలో నియమిస్తే, ఆ నియామకం చెల్లదంటూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు. తద్వారా సంస్థ నిర్వహణ బాధ్యతలు జిల్లా కలెక్టర్ కు అప్పగించారు. మళ్లీ కొందరు డైరెక్టర్ స్థానాలను పెంచాలని రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా? ఆగమేఘాల మీద రిపోర్టులు నివేదికలు హైకోర్టుకు సమర్పించారు.ఎన్నికలవేళ రాజకీయ పునరావాస చతురంగబలాలు మోహరించాయి. రింగులో ఉన్న దాదాపు అన్ని రాజకీయ పార్టీలు, రింగులో లేకుండానే తొడగొట్టే స్వతంత్ర అభ్యర్థులు వాళ్ల వాళ్ల శిథిలశిబిరాల్లో కరవాలాలు నూరుతున్నారు. ఇప్పుడు కావాల్సింది





రాజకీయ వ్యవస్థలో పునరావాస కేంద్రాలు కాదు. పునరుజ్జీవ శిక్షణాతరగతులు కావాలి. సెస్ ఎన్నికలు సజావుగా జరగాలన్నా, అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలన్నా, ప్రభుత్వం పెద్దలు వీటిలో కలుగచేసుకోకపోవడం సంస్థకు, వినియోగదారులకు, ఈ ప్రాంతం సంక్షేమానికి మంచిది. ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ సంస్థ గురించి సంపూర్ణ అవగాహన కలిగినవారు. కాబట్టి, మన మానేరు, మన దక్షిణ కాశి వేములవాడ, మన సెస్ అనే నినాదంతో ఎన్నికల్లో ముందుకు కదలాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.

# వేర్వేరు సంఘాల్లో తిరిగి తిరిగి

వేర్వేరు సంఘాల్లో తిరిగి తిరిగి
ఆయా సంఘాలు బైటికితోలేస్తే,
చేతికి పనిలేక ఖాళీయైన కొంతమంది
కుర్రోళ్ళు,
అదే స్థితిలో ఉన్న ఒకరిద్దరు
వృద్ధ సింహాలు కలిసి,

కోసికారం పెట్టి, కలిపి పొయ్యిమీద పెట్టి
అక్కడక్కడా అసంఘటితంగా ఉన్న
(అగ్గి) రవ్వలుచేర్చి రాజేసి,
కుంపట్లు రేపి, కూర వండబట్టారు.
కూర కుతకుతలాడే సమయంలో,
వండడం మొదలెట్టిన హెడ్ కుక్ ని పిలిచి
గరంమసాలా అందించారు దాకెత్తుకెళ్ళే
ఉద్దేశమున్న దొంగలు.
పైనుంచి సహాయం అందేసరికి, హెడ్
కుక్ మనసు మారింది.
ఏంటిది నాన్సెన్స్,
ఏకైక కుక్ కావాలనుకున్నాడు.
సహచరులు భారమయ్యారు.
ఆవేశం పంచిన అగ్ని కణాలను బుగ్గి,
కాకపోతే బొగ్గు చెయ్యాలనే ఆలోచన
మొదలయింది.
దరిమిలా సహచరులు దుర్మార్గులు,
జాతిద్రోహులు అయ్యారు.
ఉడుకుతున్న కూరలో ముక్కలు
రుచిచూడడం అలవాటు చేసుకున్న
అనుచరగణం,
అందిన ముక్కలు మింగడం మొదలెట్టారు.
సంఘం పెట్టిన లక్ష్యం సంకనాకి
పోయింది.
ఒకేఒక్క కుంపటల్లా వంద
కుంపట్లైయ్యాయి. వాళ్ళు కూడా బొగ్గో
బుగ్గో ఔతామని తెలీక, బూడిదయ్యే టైం
తెలీక, నేను హేపీ కదా అనుకున్నారు,
పోయింది ఎదుటోడి ప్రాణమే కదా అని
ఖైదీ సినిమాలో బిచ్చగాళ్ళలా
సరిపెట్టుకున్నారు.
బొగ్గైనోడు బుగ్గైనోడు బుద్ధిలేనోడు
అనుకున్నారు అనుచరులు.
సమయమొచ్చింది, వాళ్ళూ బుగ్గయ్యారు
ఒకడి తరువాత ఇంకొకడు.
దాక ఢిల్లీ దాకా వెళ్ళినా,
కూర ఉడికిందీలేదు వడ్డించిందీలేదు.
దశాబ్దాలుగా ఉడుకుతూనే ఉంది.

కోట్లకు పడగలెత్తిన ఏకైక కుక్ ని అడగే
దమ్మూధైర్యం లేక,
దాక దిగదా ఒక ముక్కైనా దొరకదా
అనుకుంటూ కాలం గడుపుతుంది.
ఎలా దొరుకుతుంది?
దాకతోపాటు కూరకూడా మాడి బొగ్గైపోతే.
అసలు సంగతి తెసుకోలేనక
ఆరాధిస్తుందతడినే.
కూర సంగతొదిలేసి, ముక్కలు కడిగిన
నీళ్ళు పోసిన మొక్క కాయలు కాసిందంటే
అదే ఘనకార్యం అనుకుంటూ ప్రచారం
చేసుకుంటూ, బేరసారాల బటాచోరుడినే
భళేనాయకుడనుకుంటూ,
అమాయకంగా అనుసరిస్తుంది.
మరోచెట్టు ఫలించినా ఫలాలను
అందుకోలేని అంధకారంలో పడి కృశించి
పోతుంది యువత.
అసలు నిజం తెలుసుకునేదెప్పుడో!
కుర్చీ కోసం కారా?నా పెట్టి,
కుర్చీ రాకపోయినా
కారా?నా పెరట్లో వండిన
బొబ్బాసిపండునుచూసి
జబ్బులు చరుచుకునే
దౌర్భాగ్యం ఎప్పుడు పోతుందో!
అనుకున్న ప్రొడక్ట్ కాకుండా
బైప్రోడక్ట్ తో సరిపెట్టుకునే సుఖరోగం
ఎప్పుడు పోతుందో!
ఆకుంపటి పేరు కులం.
కులం కుంపటిని ఆర్పేసి,
బొగ్గైన కూరను బైటికిసిరేసి,
సరికొత్త వంటకం చేసుకునే చైతన్యం
ఎప్పుడొస్తుందో!
అసలైన అభివృద్ధి అంటే రాజ్యాధికారం
అని తెలుసుకునేదెప్పుడో!
అందర్నీ కూడగట్టి అది సాధించేదెప్పుడో!!
అంతా అయోమయం!!
అయోమయమని తెలిసినా
ఆశచావని జనం.
ఎదురుచూస్తున్నది నిజం.
నిజం చెయ్యాలి మనం.



తాతపూడి రవీంద్రనాథ్ టాగోర్,

## ప్రతి ఒక్కరు క్రిస్మస్ పండుగ ను సంతోషంగా జరుపుకోవాలి

### ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. డిసెంబర్ 2 (ప్రజా పాలన ప్రతినిధి)ప్రతి ఒక్కరు క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని నరసరావుపేట శాసనసభ్యులు గోపి శ్రీనివాస్ రెడ్డి అన్నారు గురువారం రాత్రి 5వ వార్డు లోని క్రిస్టియన్ పాలెం నందు జీసస్ గాస్పుల్ ప్రింట్ హాల్ ప్రేయర్ హాల్ పాస్టర్ శీలం పౌలు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అందరూ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్నీ కూడా ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. క్రిస్టమస్ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఏసుక్రీస్తు ప్రజలకు శాంతి సమాధానం కలుగు చేశారని అన్నారు. క్రైస్తవ సోదరులు ఈ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. క్రిస్మస్ కేక్ కట్ చేశారు. సుమారు 100 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో కందుల ఎజ్రా, జిల్లా ప్రధాన కార్యదర్శి వైఎస్ఆర్సిపి, కుందా చిన్న మందపాటి మోష , గొల్లముడి దయాకర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని మర్యాదపూర్వకంగా స్థానిక ప్రజలు పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానం చేసినారు.

## జగనన్న క్రీడా సంబరాల్లో స్త్రీలు విజయం సాధించటం చాలా సంతోషం: ప్రభుత్వ విప్ సామినేనిఉదయభాను



జగ్గయ్యపేట డిసెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలో జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లాస్థాయిలో జరిగిన ఆటలు పోటీలలో కబడ్డీ, వా లీబాల్,క్రికెట్,షటిల్ తదితర క్రీడలో స్రీలు,పురుషులు విభాగంలో నియోజకవర్గ క్రీడాకారులను గెలుపొందిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసన స భ సభ్యులు సామినేని ఉదయభాను వారిని అభినం దించారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగనన్న క్రీడా సంబరాలలో భాగంగా నియోజకవర్గ క్రీ డాకారులు జిల్లాస్థాయిలో జరిగే క్రీడల్లో స్త్రీలు పాల్గొని విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందని,పు రుషులకు దీటుగా స్త్రీలు కూడా విజయ కేతనం ఎగ రవేయడం ఆనందంగా ఉందని అన్నారు,మన ము ఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలనలో మహి ళలకు పెద్దపీట వేస్తుంది అనడంలో ఈ మహిళలే ఉదాహరణ అని తెలిపారు,రేపు జరగబోయే జోనల్ స్థాయిలో కూడా పాల్గొని విజయం సాధించి నియోజ కవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా క్రీడాకారులకు మంచి శిక్షణ ఇ స్తున్న శ్రీనివాసరావుకి మరియు గంటా వెంకటేశ్వ ర్లుకి అభినందనలు తెలియజేశారు. కోచ్ మాట్లాడు తూ, రేపు జరగబోయే క్రీడల్లో కూడా మంచి విజయా న్ని సాధించి మన జగ్గయ్యపేట నియోజకవర్గనికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తామని తెలిపారుఈ కార్య క్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభి మానులు,క్రీడా కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేమి కర్మ మన రాష్ట్రానికి!



కొత్త పేట డిసెంబర్ 02: ప్రజాపాలన ప్రతినిధి. వాడపల్లి గ్రామ ఆత్రేయపురం మండలం కొత్తపేట నియోజక వర్గంలో "ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి " అనే కార్యక్రమం శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నేతలను ఉద్దేశించి ఎక్కడబడితే అక్కడ రచ్చబండ. ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి అంటూ ఆయన మాట్లాడుతూ ఆ వర్గము లేదు ఈ వర్గము లేదు సమాజంలో ప్రతి వర్గము వారు ఎందుకు ఈ రాష్ట్రానికి ఈ కర్మ అని జగన్ మాట్లాడుకుంటున్నారని, అందు కోసమే ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ప్రారంభించిందని ఆయన తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం మొదటి శుక్రవారం మధ్యాహ్నం వాడపల్లిలో నిర్వహించారు. దేవాలయం, గోదావరి గట్టుతో పాటు పలు వీధుల్లో కొనసాగింది. ఇంటింటికి పర్యటిస్తూ వైకాపా ప్రభుత్వం చేస్తున్న అరాచక, అసమర్థ పాలన గురించి ప్రజలకు పార్టీ నేతలతో కలిసి సత్యానందరావు వివరించారు. అదే రీతిలో కార్యక్రమానికి స్థానికుల నుంచి పెద్ద స్పందన లభిస్తుంది. రాష్ట్రంలో పెంచిన నిత్యావసర వస్తువులు ఎక్కడ లేని విధంగా పెరగడానికి ఈ ప్రభుత్వ అసమర్థ పాలనేనని విమర్శించారు. ఇక ఈ ప్రభుత్వానికి కాలంచెల్లే రోజులు దగ్గరే ఉన్నాయన్నారు. కొత్తపేట నియెాజకవర్గంలో ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు మితిమీరిపోయాయన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని సరైన సమయం తగిన బుద్ధి చెబుతారని సత్యానంద్ రావు అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం నాలుగు మండలాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ పాటించాలి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్ రెడ్డి



అమలాపురం డిసెంబర్02 ప్రజాపాలన ప్రతినిధి.రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా జిల్లా అధికారులు ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్ రెడ్డి అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కారుణ్య నియామకాలు వివిధ శాఖలలో నూతనంగా ఏర్పడిన జిల్లాలలో ఖాళీల భర్తీ ,ప్రతి శనివారం హౌసింగ్ డే నిర్వహణ ద్వారా జిల్లా కలెక్టర్లు కనీసం రెండు లేఅవుట్లలో పర్యటించి నిర్మాణాలు సజావుగా సాగేలా చర్యలు చేపట్టా లని గృహ నిర్మాణాల కొరకు చేపట్టిన స్థల సమస్యలు ఉంటే ప్రత్యామ్నాయ భూసేకరణ, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయాలు వైయస్సార్ హెల్త్ క్లినిక్కు, రైతు భరోసా కేంద్ర భవన నిర్మాణాలు, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, నూతనంగా ఏర్పడిన జిల్లాల్లో వివిధ శాఖల్లో క్రిటికల్ గ్యాప్లను నింపే విధంగా పోస్టుల భర్తీ,జాతీయ రహదారు లకు భూసేకరణ చిన్న తరహా పరిశ్రమలు క్లస్టర్లు ఏర్పాటు ధాన్యం కొనుగోలు వంటి అంశాలు పురోగతిపై 26 జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భం గా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి శనివారం హౌసింగ్ డే సందర్భంగా లేఔట్ లు సందర్శించి మౌలిక వసతులు కల్పన ద్వారా గృహ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు అన్ని రకాల చర్యలు పటిష్టంగా చేపట్టాలన్నారు జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థా యిలో ఉంటూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పట్ల ప్రత్యేక పోకస్ పెట్టాలన్నారు. ప్రతి లేఔట్ లో మరియు ప్రభుత్వ ప్రాధాన్యత భావన నిర్మాణాలలో స్థితిగతులను సమస్యలను తెలుసుకొని ఆశించిన పురోగతిని తీసుకురావాలని సూచించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనే ప్రజాప్ర తినిధులకు ప్రోటోకాల్ పాటించాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న కీలకమైన పోస్టులు భర్తీకై ఆయా శాఖలు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు వివిధ జిల్లాల లో ధాన్యం సేకరణ నూతన విధానంలో ఆర్బికేలు ద్వారా సమర్థవంతంగా చేపట్టి రైతుకు అన్ని విధాల మేలు చేకూర్చాల న్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా మాతా శిశు మరణాలు ఆర్ సి హెచ్ అంశాలపై ఫీడ్ బ్యాక్ సేకరించి ఎక్కడ గ్యాప్ లు లేకుండా పగడ్బందీగా నూతన విధానాన్ని ఆచరింపజేయాలన్నారు కాన్పు ప్రమాదకరమని భావించిన గర్భిణీల పట్ల ప్రసవ ప్రణాళికలు ముందుగానే సిద్ధం చేసుకుని అప్రమత్తంగా వైద్యు లు వ్యవహరించాలని సూచిం చారు సికిల్ సెల్ ఎనీమియా, తలసేమియా పోషకాహార నివారణ చర్యలు బలోపేతం చేయాలన్నారు. స్పందన గ్రీవెన్స్ నాణ్యతతో పరిష్కరిస్తూ ఆస్కారం లేకుండా పూర్తిస్థాయిలో పరిష్కార మార్గాలు సంతృప్తికరంగా చూపాలన్నారు పరిష్కారంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

## అత్యధికంగా రూ 52 కోట్లు ధాన్యం కొనుగోలు జరిగాయి: కలెక్టర్ హిమాన్సు శుక్లా



అమలాపురం డిసెంబర్ 02 ప్రజాపాలన ప్రతినిధి. జిల్లాలో 22 మండలాలకు గాను 20 మండలాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక కలెక్టరేట్ నందు ఆర్డీవోలతో ధాన్యం కొనుగో లు ప్రక్రియ విధివిధానాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో 331 రైతు భరోసా కేంద్రాలు లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఇప్పటికి 218 ఆర్బికె లలో ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు జిల్లాలో 3.53 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి ఉందని వ్యవసాయ శాఖ అంచనాల రూపొందించిందన్నారు. ధాన్యం తేమ శాతం 17 గా ఉండేలా రైతులు తమ కళ్ళలల్లో ధాన్యాన్ని ఆరబెట్టుకుని శాంపుల్స్ ఆర్బికేలకు అందించి నిబంధనలకు అనుగు ణంగా గిట్టుబాటు ధరలు పొందేలా సౌకర్యం చేయాలని ఆదేశించారు. గ్రామాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ధాన్యం కొనుగోలు సంబంధించి గోనే సంచు లు మిల్లర్ల ద్వారా సరఫరా, లేబరు రవాణా ఏర్పాట్లు చేస్తారని తెలిపా రు. రామచంద్రపురం కొత్తపేట డివిజన్లో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగుతుందని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ గోని సంచులు లేబరు రవాణా చార్జీకి సంబంధించి రూ. 64 లక్షలు నిధులు వచ్చాయన్నారు ప్రతి ఆర్బికేకి అనుసంధానంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్తిబాబు ఏ ఎస్ పి లతా మాధురి, డి ఆర్ డి ఏ పి డి బి శివశంకర్ ప్రసాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భరత లక్ష్మి జిల్లా ఉద్యాన అధికారి ఎన్ మల్లికార్జునరావు పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ జైపాల్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి మధుసూదన్ హౌసింగ్ పీడీ సిహెచ్ బాబురావు సాంఘిక సంక్షేమ శాఖ డిడి పి జ్యోతి లక్ష్మీదేవి జిల్లా రిజిస్టర్ సాయి తేజ, జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆర్డీవోలు పి సింధు సుబ్రహ్మణ్యం ఎం ముక్కంటి ఎన్ ఎస్ వి బి వసంతరాయుడు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారి గిరిధర్, డిపిఓ కృష్ణకుమారి డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యస్.సి., యస్.టి.సబ్ ప్లాన్ చట్టాన్ని పునరిద్దాంచాలి: గిరిజన నాయకులుచంద్రానాయక్



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు జిల్లా దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కమిటీ సభలో దేవా సోతు చంద్రనాయక్ పాల్గొని మాట్లాడుతూ..యస్.సి,యస్.టి.ల అభివృద్ధికి ఉ పయ్యోగించు కరంగా వున్న సబ్ ప్లాన్ ను రద్దు చేయకుండా పునరుద్ధంచాలని కోరారు, ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు భూపతి సునీల్ కుమార్ మరియు గూడవల్లి గంగాధర్ మరియు బందెల శ్రీనివాసరావు ,హేమలత ,మల్లెల చిన్నప్ప, థామస్, సాంబశివరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు సభ అధ్యక్షులు దేవా సొత్తు చంద్రనాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగం పరిధిలో దళితులు గిరిజనులకు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కార మార్గం చూపారు ఆయా మార్గంలోనే పయనిస్తున్న దళితులు గిరిజనులు ఆర్థికపరమైన అనేకమైన అవరోధాలను ఎదుర్కొంటున్న తమ ఉద్యమ స్ఫూర్తితో దేశంలోనే తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక చట్టాన్ని సాధించుకోవడం జరిగింది ఉప ప్రణాళిక చట్టం సెక్షన్ 22 రూల్ ఆఫ్( 1 )ప్రకారం అమలు చేయడానికి జిల్లా స్థాయిలో పర్యవేక్షణ కమిటీని నియమించాలి నీ ప్రణాళిక శాఖ 1 వంబరు 2013న జీవో %వీ ూ% నెంబర్ 34 ను విడుదల చేయడం జరిగింది నీతి అయోగ్ మార్గదర్శకవుల ప్రకారం బడ్జెట్లో ఎస్సీలకు ఎస్టీలకు కేటాయించవలసిన నిధులను మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంది 2021 మరియు 2022 సంవత్సరానికి కేటాయించిన బడ్జెట్లో మొత్తంలో ఎక్కువగా సంక్షేమాన్ని ఖర్చు జరగటం లేదు దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కమిటీ ఉమ్మడి గుంటూరు జిల్లా యందు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పడుతుంది జిల్లా కన్వీనర్ మండల చిన్నప్ప గారు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## సొంత నిధులతో వంగవీటి మోహన రంగా విగ్రహం ఏ ర్పాటు చేస్తాం: ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ డిసెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసన మండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమా ర్ ని వంగవీటి మోహన రంగా అభిమానులు ,కాపు సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి రంగా విగ్రహా ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ పట్టణంలో పేద ,బడుగు బలహీనవ ర్గాల నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహ ఏర్పాటుకు ఎప్పటి నుంచో సన్నాహాలు చేస్తు న్నామని , అనివార్య కారణాల రీత్యా విగ్రహ ఏర్పా టు పనులు ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తు న్నాయని , మొన్న జరిగిన కాపు కార్తీక వన సమారా ధన మహోత్సవంలో శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు రానున్న మోహన రంగా వర్ధంతి లోపు విగ్రహా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన మేర కు ఆయన సొంత నిధులతో వి.యం.రంగా విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో వం గవీటి మోహనరంగా అభిమానులు, కాపు సంఘ నా యకులు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పా ల్గొ న్నారు.

## కనపర్తి శేషగిరిరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి నెట్టెం రఘురాం, తెదేపా నాయకులు బొల్లా రామకృష్ణ



జగ్గయ్యపేట డిసెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి: ఇటీ వల కాలంలో గండ్రాయి గ్రామానికి చెందిన మాజీ స ర్పంచ్ కనపర్తి శేషగిరిరావు మరణించారు వారి కు టుంబాన్ని పరామర్శించేం దుకు మాజీ మంత్రి నెట్టెం రఘురాం తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అనపర్తి శేషగిరిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన ని వాళి అర్పించారుఈ కార్యక్రమంలో చిట్టూరి సాయి చి ట్టూరి నరసింహారావు నెట్టం హనుమంతరావు ద మ్మలపాటి రాధాకృష్ణ షేక్ మొహమ్మద్ బుడ్డి నర సింహారావు రావూరి నాగేశ్వరావు అన్నేపాక కిషోర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్మన్ మునగ రమాదేవి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్: దాచేపల్లి పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దాచేపల్లి నగర పంచాయతీ చైర్మన్ మునగా.రమాదేవి కుటుంబ సభ్యులను గురజాల శాసన సభ్యులు కాసు.మహేష్ రెడ్డి పరామర్శించారు. రమాదేవి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కాసు.మహేష్ రెడ్డి మాట్లాడుతూ మునగా.రమాదేవి అకాల మరణం చాలా బాధకరమని , వారు చేసిన సేవలు ఎప్పటికి మరువలేనివని వారు తెలిపారు.వికలాంగులు దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన ఉపాధ్యాయురాలుగా ఆమె నిలిచారన్నారు .ప్రజల మనిషిగా మంచి గుర్తింపు లభించిన మునగా. రమాదేవి 30 ఏళ్లుగా పరిష్కారం కానీ కోట్ల బజారు రోడ్డుని సిమెంట్ రోడ్లతో వెడల్పు చేసి సమస్య కి పరిష్కారం చేసాం. అదేవిదంగా ముత్యాలంపాడు రోడ్డు ని విస్తరణ చేసాం.. చిట్ట చివర వున్నా ఎస్సి, ఎస్టీ కాలనీ లకి నీళ్లు ఇవ్వడం ఇలా ఎన్నో సమస్యలకి పరిష్కారం చూపి అభివృద్ధి పదంలో ప్రజలలో మంచి నాయకురాలిగా గా ముద్ర వేసుకున్నారన్నారు. మునగా.రమాదేవి కుటుంబానికి అండగా ఉంటామని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గంటె నపాటి వందనం, జ్యోతి నూతన గృహ ప్రవేశ కార్యక్రమములో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 2 (ప్రజా పాలన ప్రతినిధి.) స్థానిక షాలేం నగర్ 12వ వార్డులో గంటేనపాటి కోటేశ్వరరావు కుమారులు వందనం జ్యోతి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. శు క్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంటెనపాటి గాబ్రియల్, సుందర్ అన్న ,వదిన , వందనం జ్యోతి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వందనం జ్యోతి నిర్మించుకున్న ఈ గృహప్రవేశ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మనోహర్ యాదవ్ న్యాయవాది కిరణ్ జడ్పిటిసి చిట్టిబాబు , తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలను మోసం చేస్తున్న వైసిపి ప్రభుత్వం

**పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**



పల్నాడు జిల్లా. వినుకొండ .డిసెంబర్ 2 (ప్రజా పాలన ప్రతినిధి): రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శించారు. విలేకరులతో జీవి ఆంజనేయులు మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వంలో నిత్యవసరాలు, గ్యాస్, పెట్రోలు, డీజిల్, కరెంటు,ఆర్టీసీ చార్జీలు పెంపుడు నిరసిస్తూ వినుకొండ మండలంలోని శివాపురం పంచాయతీ రామిరెడ్డి పాలెం గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమానికి జీ.విహాజరై ప్రభుత్వ అసమర్ధ విధానాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు ఏటా విడుదల చేసే 15వ ఆర్థిక సంఘం నిధులు మళ్లించి గ్రామాల్లో అభివృద్ధి లేకుండా చేసిన దౌర్భాగ్య వైసిపి ప్రభుత్వం అని విమర్శించారు. ఏ చిన్న గ్రామానికి వెళ్లిన డ్రైనేజీలు లేక, మురుగునీరు, దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కనీసం వీధి లైట్లు కూడా వేసుకోలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో పంచాయతీలను తయారుచేసిన ఏకైక ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. అభివృద్ధి చేతగాని ప్రభుత్వం ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు, దౌర్జన్యాలు దుర్మార్గాలు చేస్తూ వైసీపీ ఏజెంట్లను పెట్టుకొని రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. నగదు బదిలీ పథకాలతో ప్రజలను మోసం చేస్తూ నిత్యవసరాలతో పాటు అన్ని ధరలు పెంచి పన్నులతో బాదుడే బాదుడు చేస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. వినకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అనధికారిక పనులు, భూకబ్జాలు, పొలిటికల్ రియల్ ఎస్టేట్ చేస్తూ వందల కోట్ల అక్రమార్జన్ను దోపిడీ చేస్తున్నారన్నారు. జాలలపాలెం గ్రామాన్ని ఆనుకొని ఉన్న బ్రాహ్మణపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి, పేదల భూములను ఆక్రమించుకొని కోట్లు దోచుకున్నాడని ఆరోపించారు. టిడిపి పాలనలో ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ప్రభుత్వ భూముల ఆక్రమణలు నీకు తెలిస్తే అధికారులకు రాగానే మాఫీ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని అన్నారు. రాష్ట్రంలో సాగుతున్న ప్రజా వ్యతిరేక పాలనను ఎండగడుతూ, బొల్లా బ్రహ్మనాయుడు లాంటి భూమాఫియా అరాచక శక్తిని ప్రజలు పారద్రోలి సరైన బుద్ధి చెప్పాలని జీవి ఆంజనేయులు వివరించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి



నరసాపురం, డిసెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) : గృహనిర్మాణ శాఖ ఏఈలు, వర్క్ ఇనస్పెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ మండల స్పెషల్ ఆఫీసర్లు జగనన్న గృహ నిర్మాణాల పథకంలో మంచి ప్రగతిని చూపాలని సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో గృహ నిర్మాణాల ప్రగతిపై మండల స్పెషల్ ఆఫీసర్లతో సబ్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ పూర్తయిన లేఔట్లలో లబ్ధిదారులతో గృహ నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గృహనిర్మాణ శాఖ ఏఈలు, వర్క్ ఇనస్పెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ మంచి ఫలితాలు తీసుకురావాలని సబ్ కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఎప్పటికప్పుడు గృహ నిర్మాణాల ప్రగతిని పర్యవేక్షించుకుంటూ క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ అన్నారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ ఎస్ఈ నాగార్జునరావు, అగ్రికల్చర్ డిఏఓ జెడ్ వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎ రామస్వామి, డ్వామా పీడీ రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్, హౌసింగ్ ఈఈ సిద్ధాంతి తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ టిడిపి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 02: గుడివాడ 7డవ వార్డులో ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులోకి వచ్చిన రావికు ఎదురు వచ్చి, స్థానిక మహిళలు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. కొత్తపేటలో గడపగడపకు వచ్చినప్పుడు ఎమ్మెల్యే కొడాలి నాని టిడిపిను విమర్శించిన చోటే కూర్చొని, గుడివాడ అభివృద్ధిపై చర్చకు రావాలంటూ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు సవాల్ విసిరారు. చెత్త మీద పన్ను వేసే చెత్త ప్రభుత్వానికి ప్రజలు కష్టాలు ఏం తెలుస్తాయని రావి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో అస్తవ్యస్త పరిపాలనతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**"ఇదేం ఖర్మ" రాష్ట్రానికి అంటూ వాపోతున్న ప్రజలు**
**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ**



కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 2: అస్తవ్యస్త పరిపాలనతో మన రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందుతూ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ ప్రజల మధ్యకు వెళ్లే కార్యక్రమం చేపట్టింది. పార్టీ ఆదేశాలు మేరకు జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో ఇదేం కర్మ కార్యక్రమం ప్రారంభించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగితెలుసుకుంటూ కరపత్రాలు పంపిణీ చేసిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూతెలియజేశారు..కార్యక్రమంలో భాగంగాఇదేం ఖర్మ రాష్ట్రానికి సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వ అరాచకాలను,వైఫల్యాలను,ఎండగట్టడవే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంఅనిఅన్నారు..సామాన్యులు,రైతులు,విద్యార్థులు,ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలు జగన్ ప్రభుత్వ నిర్ణయాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,..జగన్ కి ఓటు వేసిన వారే ఇప్పుడు ఇదేం కర్మ అని వాపోతున్నారని అన్నారు..తెలుగుదేశం పార్టీ హయాంలో ఉన్న పథకాలు జగన్ ప్రభుత్వం రద్దు చేయడం వలన ఆయా వర్గాల వారు అసహనంతో వున్నారని, ముఖ్యంగా దళితులకు సంబంధించిన 18రకాలపథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని, వారికి హక్కుగా వచ్చే యస్ సి, యస్ టి నిధులను దారి మళ్ళించారని తెలిపారు. ఇలాంటి ఇబ్బందులతో రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఇబ్బంది పడుతూ మా ఖర్మ ఏంచేస్తాము అని ప్రజలు వాపోతున్నారనివారికితెలుగుదేశంపార్టీఅండగావుంటుందని తెలియజేశారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్లి ప్రజలను చైతన్య పరుస్తామని,తద్వారా రాష్ట్రానికి పట్టిన ఖర్మను వదిలిస్తామని జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాంద్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, నండ్ల చిరంజీవి, ఎండి కాజా, పాలచర్ల సత్యనారాయణ, తాంద్రూతు నూకరాజు, కుదపవాసు, తాతినేని నాగేశ్వరరావు, ముత్యాల సత్యనారాయణ( బుజ్జి) కోడూరి సత్యనారాయణ, ఈర్పిన శ్రీను, కాకర్ల కృష్ణాజి తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ రాష్ట్రానికి' గోడ పత్రికల విడుదల



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : : ఇదేం ఖర్మ పేరుతో రాష్ట్రంలో ఎదుర్కొంటున్న 10 ప్రధాన సమస్యలతో రూపొందించిన గోడపత్రికలు, క్యాలెండర్లను టీడీపీ నేతలు శుక్రవారం విడుదల చేశారు. పశ్చిమ నియోజవర్గ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుకాసి కిరణ్, ఎమ్ ఎస్ బేగ్, సారిపల్లి వెంకట రాధాకృష్ణ తదితరులు హాజరయ్యారు. మైనార్టీ విభాగం నేత ఎమ్ ఎస్ బేగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న అరాచక శక్తులును ప్రారద్రోలాలని, ప్రజలు తమ సమస్యలను టిడిపి బృందం తమ ఇంటికి వచ్చినపుడు వివరంగా రాసి ఇవ్వాలని, ఫిర్యాదులపై టిడిపి పోరాటం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రసంగించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మీద ప్రజల పక్షాన టిడిపి చేస్తున్న పోరాటాలకు మద్దతు పలికేందుకు 92612 92612 నంబర్ కి మిస్ కాల్ చేయాలని కోరారు. అలాగే నియోజక వర్గ ప్రజలు తమ సమస్యలను టిడిపి కార్యాలయం వాట్స్ యాప్ నంబర్ 7799447185కు పంపాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ నెల 4వ తేదీ నుండి డివిజన్ వారీగా బూత్ వారీగా టిడిపి ప్రతినిధులు ఇంటింటికీ వచ్చి సమస్యలు సేకరిస్తారని ప్రజలు సహకరించాలని శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు రావూరి సత్యారాయణరావు, ఆళ్ళ మోహన రావు, బొడ్డుపల్లి శ్రీనివాస్, సురభి బాలు, షేక్ సుభాని, వడ్డాది రమణ, దేవరకొండ చక్రవర్తి,ఈది నాగేశ్వరరావు, నీలం మనోజ్ బాబు, సందక సురేష్, బోగవల్లి నాగబాబు, పార్టీ డివిజన్ నాయకులు తాజ్నాథ్ శ్రీనివాస్ నాయక్ ,రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, కర్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పంచాయితీ నిధులు తిరిగి మంజూరు చేయాలి: బిజెపి నాయకులు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి :గౌరవనీయులు రాజ్యసభ సభ్యులు శ్రీ జివిఎల్ నర్సింహారావు గారినీ 2-12-2022 విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో బిజేపి కిసాన్ మోర్చ ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్,అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ కార్యదర్శి కె.శివ ప్రసాదరావు మర్యాదపూర్వకంగా కలిసి,ఆనం దపురం మండలం వెల్లంకి గ్రామ పంచాయతీ 15 ఫైనాన్స్ నిధులు కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీకి మంజూరు చేసిన నిధులు 31,41,676, రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుందని,ఈ నిధులు లేకపోవడం,వెల్లంకి గ్రామ పంచాయతీ అభివృద్ధి కుంటు పడిందని,తక్షణమే వెల్లంకి గ్రామ పంచాయతీ కి 15 ఫైనాన్స్ 2021-2022 సంబంధించిన నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నిధులు వెనక్కి తీసుకొని అధికార%శీ% రాష్ట్ర ప్రభుత్వం కి లేదని, అధికారులతో మాట్లాడి వెనక్కి వెళ్లిన నిధులు తక్షణమే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిజేపి నాయకులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ అత్యధికంగా ఈ- శ్రమ్ కార్డులు, ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ముద్ర రుణాలు,హెల్త్ కార్డులు, నిరుపేద కుటుంబాలకు,బిజేపి పార్టీ తరపున సేవలు అందించారని అభినందనలు తెలిపారు.

## రాష్ట్రంలో సైకిల్ పాలన కావాలంటున్న ప్రజలు

కొవ్వూరు, నిడదవోలు, డిసెంబర్ 2: రాష్ట్రంలో సైకో పాలన వద్దని, సైకిల్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నట్టు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కార్యకర్తల సంక్షేమ నిధి కోఆర్డినేటర్ శిష్టా లోహిత్ చెప్పారు. చంద్రబాబు పాలన వస్తేనే ప్రజలందరి జీవితాలు ఆనందంగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా 3వ రోజు పర్యటనలో భాగంగా చంద్రబాబుకు తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొవ్వూరులో చంద్రబాబుకు శిష్టా లోహిత్ అభివాదం చేశారు. అక్కడి నుండి చంద్రబాబు రోడ్ షోను నిర్వహించారు. నిడదవోలు చేరుకుని అక్కడ బహిరంగ సభ అనంతరం రోడ్ షోగా బయలుదేరి తాడేపల్లిగూడెం చేరుకున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోనే టీడీపీ నేతలందరినీ శిష్టా లోహిత్ కలుసుకున్నారు. అనంతరం శిష్టా లోహిత్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ను సందర్శించేందుకు చంద్రబాబుకు అనుమతిని నిరాకరించడం దారుణమన్నారు. ప్రాజెక్ట్ కు వెళ్ళే దారిలో బారిగేట్లు, వ్యాన్ లు అడ్డుపెట్టి రహదారిని మూసివేశారన్నారు. దీంతో చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారన్నారు. చంద్రబాబుతో పాటు మరో ఐదుగురు నేతలకు అనుమతి ఇవ్వాలని కోరినా పోలీసులు అంగీకరించలేదన్నారు. ప్రాజెక్ట్ దగ్గరకు ఎందుకు వెళ్ళకూడదో లిఖితపూర్వకంగా రాసివ్వాలని చంద్రబాబు అడిగినప్పటికీ పట్టించుకోలేదన్నారు. పోలవరం ప్రాజెక్ట్ దగ్గరకు చంద్రబాబు 28సార్లు వచ్చారని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్ట్ పై 63సార్లు సమీక్ష జరిపారన్నారు. అలాంటి చంద్రబాబుకు పోలవరం వెళ్ళే అర్హత లేదని ఆపడం సరికాదన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతం నిషేధిత ప్రాంతం కాదని, దేశంలో ఎవరైనా సందర్శించే హక్కు ఉందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అక్రమాలు బయటపడతాయన్న భయంతోనే చంద్రబాబును అడ్డుకోవడం జరిగిందన్నారు. రివర్స్ టెండరింగ్ పేరుతో అవినీతికి పాల్పడ్డారని, ప్రాజెక్ట్ నిర్వహణలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎటువంటి పురోగతి సాధించలేదన్నారు. చంద్రబాబు హయాంలో ప్రాజెక్ట్ పురోగతిని వివరించేందుకు ఉచితంగా బస్సులను ఏర్పాటు చేసి ప్రజలకు చూపించడం జరిగిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 72శాతం ప్రాజెక్ట్ పనులు పూర్తయ్యాయన్నారు. ఆంధ్రప్రదేశ్ కు పోలవరం ప్రాజెక్ట్ ఒక వరమని అన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే రాష్ట్రానికి కరువు ఉండదన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందని శిష్టా లోహిత్ చెప్పారు.

## డిప్యూటీ తాసిల్దార్ గా పదోన్నతి పొందిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ కీర్తి స్రవంతి



కారంపూడి...డిసెంబర్02...ప్రజాపాలన... ప్రతినిధి :కారంపూడి రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న కీర్తిస్రవంతి కి ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ఈ మేరకు డిప్యూటీ తహసీల్దార్ గా పదోన్నతి కల్పిస్తూ పోస్టింగ్ కూడా కారంపూడి లోనే జిల్లా అధికారులు నియమించటం జరిగింది. పదోన్నతి పొందిన కీర్తి స్రవంతి శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా ఉత్తర్వులను ఆమెకు అందజేశారు. పదోన్నతి పొందిన కీర్తి స్రవంతి ని తహసీల్దార్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. రెవెన్యూ సిబ్బంది కూడా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఆర్ఐ కీర్తిస్రవంతి మంచి పేరు తెచ్చుకొని మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అయన ఆకాంక్షిస్తున్నట్లు తహసీల్దార్ అన్నారు. 2013 లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన కీర్తిస్రవంతి 2019 లో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారు. కారంపూడి మండలంలో గత నాలుగు సంవత్సరాలుగా ఆర్ఐ గా పనిచేస్తూ మంచి పేరు సంపాదించారు. రైతులు, విద్యార్థులు ఎవరైనా రెవిన్యూ కార్యాలయానికి ఆఫీస్ పనిమీద వస్తే వారిని ఆప్యాయంగా పలకరించి వారికీ పనులు చేసిన పెట్టటంలో ముందుంటారని మండల ప్రజలలో మంచి గుర్తింపు మంచి స్థానాన్ని సంపాదించారాని చెప్పవచ్చు. ఆర్ఐ కీర్తిస్రవంతి పదోన్నతి పొందటం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండేటి రామారావు



పి. గన్నవరం డిసెంబర్ 02 ప్రజాపాలన ప్రతినిధి. గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కొండేటి చిట్టిబాబు పాల్గొన్నారు. ఆర్ ఏనుగు పల్లి గ్రామ పి గన్నవరం మండలం పి గన్నవరం నియోజకవర్గంలో శుక్రవారంస్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సీనియర్ నాయకులు మరియు సొసైటీ బ్యాంక్ చైర్మన్ మట్టపర్తి రామారావు ఆ గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో నివాళులర్పించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే కొండేటి ప్రతి ఇంటికి వెళుతూ. ప్రజాసమస్యలను అడిగి,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా! లేదా! అని తెలుసుకున్నారు. పేదల పక్షాన నిలబడే ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం అని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు లక్ష్యంగా గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దొమ్మేటి పార్వతి శివ రామ్, ఎంపీటీసీ సభ్యులు యాంద్ర విజయలక్ష్మి నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు కడలి దుర్గాప్రసాద్, బూత్ కమిటీ సభ్యులు దొమ్మేటి వెంకటకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు మట్టపర్తి రామారావు,నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు బొంతు రాజేంద్రప్రసాద్, శానపల్లిలంక గ్రామ శాఖ కన్వీనర్, పితాని వెంకటేశ్వరరావు పండు, దొమ్మేటి దుర్గారావు మరియు అధికారులు, పార్టీ రాష్ట్ర డైరెక్టర్లు ఎంపీపీలు ,జడ్పీటిసిలు,సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్ లు,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ శ్రేణులు,సచివాలయ సిబ్బంది,వలంటీర్లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత



నరసాపురం, డిసెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) : జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని వై ఎన్ కళాశాలలో సామాజిక సేవా విభాగం (కమ్యూనిటీ సర్వీస్ సెంటర్) ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఎం. సూర్యతేజ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు వాతావరణం కాలుష్యభరితంగా మారిందని దీనికి కారణం మనమేనని మన అవసరాలకు ఉపయోగించే ప్లాస్టిక్ వాడకం, వాహనాల వినియోగం, పరిశ్రమల ద్వారా ఇంకా అనేక కారణాలు వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయని దానిని నివారించే మార్గాలను కూడా మనమే చూడాలని అన్నారు. వీలైనంతవరకు ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటాలని కాలుష్య నివారణలో మొక్కల పాత్ర చాలా ఉందని వాటి ద్వారా వాతావరణం లోని క్లోరో ఫ్లోరో కార్బన్స్ ను పోగొట్టి మనకు మంచి వాతావరణాన్ని అందజేస్తుందని మనమే కాక మన తరువాత తరం వారు కూడా ఆరోగ్యంగా ఉండడానికి మంచి మార్గాన్ని వారికి చూపినవారమవుతామని అన్నారు. పర్యావరణ పరిరక్షణ మన సామాజిక భాధ్యత అని ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్న వై.ఎన్ కళాశాల బృందాన్ని అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అప్పన ఫణి, పి.జి. డైరెక్టర్ డా. ఎన్.చింతారావు, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ , హెచ్.ఆర్.డి. సెంటర్ డైరెక్టర్ డా. చినమిల్లి శ్రీనివాస్, సామాజిక సేవా విభాగం సమన్వయకర్త భీమడోలు ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ ఎస్.యాకోబు, గాంధీ అధ్యయన కేంద్రం డైరెక్టర్ డా. పులపర్తి సుబ్బారావు, ఎన్.సి.సి. ఎ ఎన్ ఒ. శ్యాంబాబు, సాయికృష్ణ, కళాశాల సూపరింటెండెంట్ తోట ఏడుకొండలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ను కలిసిన తెదేపా నేతలు



నరసాపురం, డిసెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం నియోజకవర్గానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు శుక్రవారం తాడేపల్లిలోని తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నివాసంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరసాపురం నియోజవర్గంలో సమిష్టి కృషితో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని 2024 సంవత్సరంలో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసే వరకు విశ్రాంతి లేకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని నారా లోకేష్ సూచించారని వారు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు, పొన్నాల నాగబాబు, కాగిత వెంకటేశ్వరరావు, బర్రె మురళి, సుభాష్, కొలచన శ్రీపద్మ తదితరులు నారా లోకేష్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## పి గన్నవరంలో" ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ! కార్యక్రమాన్ని ప్రారంభించిన, తెలుగుదేశం పార్టీ నాయకులు



పి. గన్నవరం డిసెంబర్ 02 ప్రజా పాలన ప్రతినిధి. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం పి గన్నవరం మండలం కె. ఏనుగువల్లి గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఈరోజు శుక్రవారంఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని పి గన్నవరం మండల టీడీపీ అధ్యక్షులు తోలేటి సత్తిబాబు మరియు కె ఏనుగుపల్లి గ్రామ శాఖ అధ్యక్షతన, నియోజకవర్గ స్థాయి లో నియోజకవర్గం సమన్వయ సభ్యులు,మరియు నాలుగు మండలం టీడీపీ అధ్యక్షులు, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పుగోదావరి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ పి గన్నవరం నియోజకవర్గం కో కన్వీనర్ నామన రాంబాబు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహాక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు పాల్గొన్నారు. వారు ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజల యొక్క సమస్యలను పార్టీ పంపించిన పార్మేట్ పూర్తి చేసి, వారి మొబైల్ ద్వారా మిస్డ్ కాల్ చేయచడం జరిగింది. అనంతరం గ్రామంలో రచ్చ బండ కార్యక్రమం నిర్వహించి వారి గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసున్నారు. ఈ సందర్భంగా నామన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వైస్సార్సీపీ అధికార%శీ%లోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువులు, గ్యాస్, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు విపరీతంగా పెరిగిపోవడమే కాక, రాష్ట్రము లోని రోడ్ల పరిస్థితి అధ్వాన్నాముగా తయారైనదని విమర్శిచారు.వైస్సార్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రములో సంక్షేమ పథకాలు కరెంట్ బిల్ తో లింక్ పెట్టి కోతలు వీధిస్తు అర్హులైన వారికీ అన్యాయం జరుగుతుందని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కరెంట్ బిల్ మూడు సార్లు పెంచి సామాన్య ప్రజలకు ఇబ్బంది గురి చేస్తుందని విమర్శ%శీ%చారు. మరొక ముఖ్య అదితి నాథ్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకాలు అత్యాచారాలు పెరిగిపోయినాయని విమర్శించారు. అంతేకాకుండా ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపే వారిపై అక్రమ కేసులను బనాయిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి మండలం పార్టీ అధ్యక్ష కార్యదర్శి లు మద్దాల సుబ్బారావు, నేదునూరి వీర్రాజు, , మోర్త వెంకటేశ్వరావు, మట్టపర్తి రాజేశ్వరరావు, అంబాజీపేట శ్రీను రాజు, డి వి, పబ్బినీడి రాంబాబు, పితాని కేశవ, వక్కలంక బుల్లియ్య, విజయరావు, తోలేటి సత్తిబాబు, పులపర్తి రవి, నక్కా సునీల్, పత్తిపాటి వెంకటేశ్వరావు, చెల్లుబోయిన వెంకటేశ్వరావు, సంసాని పెద్దిరాజు, కముజు దుర్గారావు, నూకల విశ్వేరావు,యన్ టి ఆర్, అనురాజేశ్వరి, ఆరుమిల్లి లాల్ బాబు, లంకే చిరంజీవి, పైడి బుజ్జి, పిచ్చేట్టి వెర్రియ్యా, మట్టపర్తి రామకృష్ణ, మట్టపర్తి మణికంఠ, ముంగండ శ్రీరామ్మూర్తి, నేలపూడి దామోదర్, నేలపూడి శ్రీను, పల్లి రామ్మూర్తి, సుదా బాబ్జి, మొల్లేటి శ్రీను, బోనం బాబు, మద్దాల కృష్ణమూర్తి తదితరులు.

## 3,4 వ తేదీలలో ఓటు నమోదు కార్యక్రమం

భీమవరం, డిసెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 2023 సంవత్సరమునకు గాను ఓటర్ల సమగ్ర సవరణ కార్యక్రమము నిర్వహిస్తున్నామని ది1.1.2023 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు ఫారం 6 ద్వారా ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి, ప్రస్తుత ఓటర్ల జాబితా నందు మరణించిన మరియు వేరే ప్రాంతాలకు వెళ్ళిన వారిని ఫారం-7 ద్వారా తొలగింపునకు, ఫారం-8 ద్వారా సవరణలు చేసుకొనుటకు అవకాశము కల్పిస్తున్నామని దీనిలో భాగంగా డిసెంబర్ 3 మరియు 4వ తేదీలు అనగా శని, ఆదివారములలో స్పెషల్ క్యాంపయిన్ నిర్వహిస్తున్నామని తాసిల్దార్ వై రవికుమార్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. పైన తెలిపిన తేదీలలో బూత్ లెవెల్ అధికారులు సంబంధిత పోలింగ్ బూత్ లలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్ల జాబితా పరిశీలనకు మరియు ఓటు నమోదు, సవరణలు మరియు తొలగింపులకు సంబంధించిన ఫారములతో అందుబాటులో ఉంటారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవలసినదిగా ఓటరు నమోదు అధికారి, మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి తహశీల్దార్ వై. రవికుమార్ తెలిపారు.

# ధాన్యం కొనుగోలు ప్రభుత్వం సక్రమంగా జరపాలి

## తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి: గోకవరంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వద్ద గోకవరం మండల రైతుల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ. గోకవరం మండల రైతులతో కలిసి ర్యాలీగా స్థానిక ఎమ్మార్వో కలిసిన నెహ్రూ రైతుల యొక్క ఇబ్బందులను ఎమ్మార్వోకి వివరించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల అనేక మంది రైతులు ఆర్ బి కే వలన పడుతున్నటువంటి ఇబ్బందులను నెహ్రూ సమక్షంలో ఎమ్మార్వో కి వివరించారు. ఈ సందర్భంగా జ్యోతుల. నెహ్రూ మాట్లాడుతూ ఆర్.బి.కె వ్యవస్థ అంతా లోపా భూయిష్ట గా ఉందని,రైతుల వద్ద ఒకటి చెబితే మిల్లర్ల దగ్గరికి వెళ్ళేటప్పటికి మరోలా పరిస్థితి మారిపోతుందని దీనివలన రైతులు నానా ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రైతు దగ్గరకు వెళ్ళి ధాన్యం కొంటున్నామని గొప్పగా చెప్పి కేవలం ప్రకటనకై పరిమితం చేస్తుంది తప్ప చర్యలు మాత్రం శూన్యమని నెహ్రూ తెలిపారు. హమాలీలు, వాహన సదుపాయాన్ని ప్రభుత్వం విస్మరించి ఆ భారాన్ని రైతులపై మోపుతుందని తెలిపారు. దళారులను ప్రభుత్వ పెంచి పోషించడం కొరకై తేమశాతం నిర్ధారించే యంత్రాలను అడ్డుపెట్టుకొని ఆర్.బి.కె వద్ద ఒకలాగా మిల్లర్ల దగ్గర ఒకలాగా తేమశాతం చూపించి రైతులను గందరగోళానికి గురయ్యేటట్టు ఈ ప్రభుత్వం చేస్తుంది అని నెహ్రూ ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతుకు 1530 రూపాయలు మద్దతు ధర కల్పిస్తున్నామని గొప్పలకే తప్ప తేమశాతం వ్యత్యాసం, హమాలీల కొరత, ట్రాన్స్పోర్ట్ భారం రైతుపై మోపడం వలన భారీగా రైతు నష్టపోతున్నాడని నెహ్రూ తెలిపారు. రైతు ఎన్నో వ్యయ ప్రయాసల వడ్డి,చెమటోర్చి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలంటే మరల ఎదురు పెట్టుబడి 20 వేల రూపాయలు పెడితేనే గాని మిల్లర్ల వద్దకు ధాన్యం చేరే పరిస్థితి లేదని, పండించిన ధాన్యాన్ని పంట కళ్ళం వద్దే ప్రభుత్వం కొనుకోలు చేసి 21 రోజుల లోపు రైతులకు డబ్బులు అందే విధంగా చెయ్యాలని ప్రభుత్వాన్ని జ్యోతుల నెహ్రూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంగరాతి. రాము, రైతు అడపా. భరత్ కుమార్, ఉంగరాల రాము, సత్యం పెద్దబ్బులు నారా ప్రసాదు బాదంపూడి ప్రకాష్ చింతల రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు, గునిపే. భరత్, పోసిన ప్రసాద్,బత్తుల సత్తిబాబు, పురంశెట్టి. శివాజీ, నున్నం. రాంబాబు,నాగం. వెంకటపతి, మండిగ. గంగాధర్ బాదంపూడి. ప్రకాష్, సత్యం పెద్దబ్బులు ,రాయవరపు శ్రీను, బాపిరాజు,అంబటి. నాగేశ్వరరావు, కోరిపల్లి అప్పలరాజు, గునుపెల్లి. పైడియ్య , సుంకర చిన్న, గండి పూడి. శ్రీధర్ కొత్తుల వీరబాబు, రాజా,సంగుల పాండు, ఎలుగు బంటి చంటిబాబు, బాసర సత్యనారాయణ, పిట్ట అరుణ్, వరసాల. గుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు

## పద్మశాలి వర్గానికి పెద్ద పీట వేయబోతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి




పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 2 (ప్రజా పాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తర్వాత రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారికి అత్యంత ప్రాధాన్యత నిచ్చి వారిని తమ వైపుకు తిప్పుకునే విధంగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగానే మొన్న విజయవాడలో వై. యస్. ఆర్. పార్టీ బి. సి నాయకుల సమావేశం. మరి ఈనెల ఏడో తేదీన పెద్ద ఎత్తున బి. సి ల సమావేశం ఏర్పాటు చేశారు. మరి ముఖ్యంగా ఈ రాష్ట్రంలో బి. సి ల లో ఎక్కువ జనాభా కలిగిన "పద్మశాలి" వర్గానికి పెద్ద పీట వేస్తే ఇక తిరుగులేదు (ప్రతి ఒక్క నియోజకవర్గ ములో వీరి జనాభా ఉన్నది)అని భావించి "ప్రగడ కోటయ్య"అనుచరులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో వారితో మంచి సంబంధాలు కలిగిన మురుగుడు హనుమంతరావు కి యమ్. యల్. సి పదవి ఇచ్చి, యువ నాయకులు గంజి చిరంజీవి ని పార్టీ లోకి తీసుకుని ప్రాధాన్యత మరో యమ్. యల్. సి పోతుల సునీత, మరి రాయలసీమ లో సుమారు ఇరవై నియోజకవర్గ ల్లో తమ ప్రభావితం చూపే "పద్మ శాలి" వర్గానికి చెందిన కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్.నామినేటెడ్ పోస్టు ల్లో,ఆవ్వారు ముసలయ్య, మరి కొందరికి వివిధ పోస్టులు ఇచ్చి వారికి పెద్ద పీట వేశారు. దీనిని బట్టే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "పద్మ శాలి" వర్గానికి మంచి ప్రాధాన్యత ఇవ్వాలని భావించి నట్లు స్పష్టం అవుతోంది.వారుకుడా రాబోయే రోజుల్లో "పద్మశాలి వర్గానికి చెందిన నాయకులు అందరూ కూడా ఒక జట్టు గా ఏర్పడి ఒకరికి ఒకరు సహకరించుకుంటు ముఖ్యంగా పారిశ్రామిక వర్గానికి చెందిన వారిని కూడా భాగస్వామ్యం చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని భావిస్తున్నారు అని తెలుస్తోంది.

## నవయుగ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి: నవయుగ ఫ్రెండ్స్ సర్కిల్ వారిచే నేడు క్రీస్తు జన్మదిన ఆరాధన నవయుగ వ్యవస్థాపకుడు అంబటి మృత్యుం జయ బాబు ఆధ్వర్యంలో గోకవరంలో అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. మాంద్రు ప్రేమ్ కుమార్ మాస్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దైవ వర్తమానికులు బిషప్ డాక్టర్ డానియల్ పాల్ క్రిస్మస్ ఆరాధన సందేశాన్ని నిచ్చారు.నిజమైన క్రిస్టమస్ ఆరాధకులు బాధ్యత, సమర్పణ, సమాధానము, ఇతరులను ప్రోత్సహించడం,రక్షణను కొనసాగించడం, యేసయ్యను ప్రకటించడం, దేవుని మాటలు హృదయంలో భద్రం చేసుకోనడం వంటి వాటిని అనుసరించాలని, ఏసుక్రీస్తును ప్రపంచానికి చాటి చెప్పాలని వారు బోధించిరి.దైవజనులు బిషప్ డాక్టర్ బి రాజు, రెవ. ఎస్.ఆర్.కె స్టీఫెన్, రెవ. కమలాకర్, రెవ.ఏ. విజయ్ కుమార్లు క్రిస్మస్ సంతోషాన్ని ఇతరులు కూడా పంచాలని తెలిపిరి.గౌరవ అధ్యక్షులుగా కే ఆదియ్య, విశిష్ట అతిథులుగా రిటైర్డ్ గెజిటెడ్ హెచ్ఎం కేవిల్ జాన్ బాబు, పి నాగేశ్వరావు మాస్టర్, వై అబ్రహం పాల్ మాస్టర్, టి సూర్య ప్రకాశ రావు తదితరులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిరి. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ప్రదీప్ సుందర్ మాట్లాడుతూ మానవులకు సేవ చేయడమే, దేవునికి సేవ చేయడం అని తెలియజేశారు.నవయుగ ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా పేదలకు రెండు వందలు దుప్పట్లు పంపిణీ చేశారు. మల్లవరం, బుచ్చింపేట కృష్ణుని పాలెం రంప ఎర్రంపాలెం గోకవరం చర్చిల యూత్ వారిచే నిత్య ప్రదర్శన జరిగింది. చెవల పాల్ మణిరాజ్ మోటపర్తి అభిషేక్ ఆధ్వర్యంలో యూత్ వారిచే సుమారు 50 బైకులపై దేవుని మహిమ పరుస్తూ క్రిస్మస్ తాత ఊరేగింపు అత్యంత రమణీయంగా జరిగింది. అనంతరం నవాయగా ఫ్రెండ్ సర్కిల్ కుటుంబాలలోని ప్రతిభ సాధించిన యవనస్తులకు బహుమతులు ప్రధానం చేయబడినవి. నవయుగ అధినేత ఏ ఎం జయ బాబు వందన సమర్పణ చేస్తూ ప్రపంచ మానవాళి అంతా ఏసుక్రీస్తును తెలుసుకొని, ఆయన ద్వారా రక్షించబడాలని అందరూ ఐక్యతతో, సమాధానముతో, సంతోషంతో, ఆరోగ్యాలతో ఉండాలని త్రియేక దేవుని విజ్ఞాపన చేశారు.సుమారు 500 మంది పాల్గొన్న ఈ క్రిస్మస్ కార్యక్రమం అనంతరము జరిగిన ప్రేమ విందులో పాల్గొన్నారు.

## జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఇంగ్లీష్ స్కూల్ టీచర్ శేఖర్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి : కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలిక విద్యార్థినిలపై స్కూల్ ఇంగ్లీష్ టీచర్ శేఖర్ అసభ్యకరంగా దురుసు పదాలను వాడుతూ బాలికలను లోబర్చుకుని ఎక్కడబడితే అక్కడ చెయ్యివేసి మాట్లాడడం జరుగుతుందని మీ తల్లిదండ్రులకు చెబితే మీకు మార్కులు తీసివేస్తానని లేని పక్షాన స్కూల్లో బాగా చదవట్లేదని తల్లిదండ్రులకు చెప్పి మీకు టీ. సి ఇచ్చి పంపి వేస్తానని బెదిరించి విద్యార్థినులను లోపర్చుకోవడం జరుగుతుంది అని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ టీచర్ అగైత్యాలకు విద్యార్థినిల తల్లిదండ్రులు ఇలాంటి స్కూల్ టీచర్ ను అధికారులు వెంటనే సస్పెండ్ చేయాలని ఆవేదన తెలియజేశారు. స్కూల్ చైర్మన్ ప్రశ్నించగా ఈ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు కూడా ఎప్పుడూ కూడా ఇలాంటి సంఘటనలు జరగలేదని ఇలా జరగడం చాలా బాధాకరమని ఆయన తెలియజేశారు. ఈ స్కూల్లో చదువుకుంటున్న 100 మంది పైగా బాలిక విద్యార్థులు తమ బాధను ఆవేదనను వాళ్ల తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ఇదే విషయాన్ని పై అధికారులకు తెలపగా జగ్గంపేట ఎస్సై టి. రఘునాధ రావు ప్రభుత్వస్కూల్ టీచర్ శేఖర్ పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేశామని వారు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు దళిత నాయకులు మూరా సత్తిబాబు , కరాటే మాస్టర్ అనుష, చెరకు యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలియజేశారు విద్యార్థినిలకు దళిత సంఘాలు తదితరులు మద్దతులు తెలిపారు .

## జిల్లాలో మంజూరు చేసిన భవన నిర్మాణ పనులను వేకవంతం చేయాలి: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జోహార్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 2 (ప్రజా పాలన ప్రతినిధి): జిల్లాలలో మంజూరు చేసిన ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఇప్పటికీ నిర్మాణాలు ప్రారంభించని భవనాల నిర్మాణాలను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కే.ఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కే.ఎస్.జవహర్ రెడ్డి స్పందన అర్జీల పరిష్కారం, జగనన్న గృహ నిర్మాణాలు, ధాన్య సేకరణ, నాడు నేడు పనుల పురోగతి, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు, గడప గడపకు మన ప్రభుత్వం, ఫ్యామిలీ డాక్టర్ విధానం, డాక్టర్ల నియామకం, భూ సర్వే, జాతీయ రహదారులకు భూ సేకరణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం క్రింద గుర్తించిన ప్రాధాన్యత పనులకు జారీ చేసిన ఆమోద ఉత్తర్వుల మేరకు గ్రౌన్డింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. జగనన్న కాలనీలలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించని ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లే అవుట్లలో అప్రోచ్ రోడ్ల పనులు పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పల్నాడు జిల్లా నరసరావుపేట కలక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, సంయుక్త కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, జిల్లా రెవిన్యూ అధికారి,వినాయకం, సిపిఓ ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలోకి భారీగా చేరికలు



ఉండి, డిసెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉండి నియోజకవర్గం కాళ్ళ మండలంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు, కాళ్ళ మండల అధ్యక్షుడు ఏరుబండి రామాంజనేయులు ఆధ్వర్యంలో మండలంలో గ్రామాలలో పర్యటించే కార్యక్రమంలో భాగంగా గురువారం జువ్వలపాలెం, ఏలూరుపాడు గ్రామాల జనసేన నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జువ్వలపాలెం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బివర నానిబాబు, ఏలూరుపాడు గ్రామ అధ్యక్షుడిగా యాదాల వెంకటేష్ లను ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపి జనసేన పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని 2024 ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించి పవన్ కళ్యాణ్ ను అధికారంలోకి తీసుకు రావటానికి, ఉండి నియోజకవర్గంలో జనసేన పార్టీని ముందుకు తీసుకువెళ్ళటానికి తనవంతు కృషి చేస్తానని ఎల్లప్పుడు ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని దానికి జనసేన సైనికులు సహకారం అందించాలని నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో జువ్వలపాలెం, ఏలూరుపాడు గ్రామాల నుండి 100 మంది కార్యకర్తలు, ముఖ్యంగా మహిళలు జనసేన పార్టీలో చేరారు. అనంతరం ఏలూరుపాడు జనసేన నాయకులు మాట్లాడుతూ జుత్తుగ నాగరాజు, రాము సహకారంతో ఏలూరుపాడు గ్రామంలో జనసేన పార్టీ మరింత బలోపేతానికి కృషిచేస్తామని తెలిపారు. అనంతరం ఏలూరుపాడు పెదపేట చర్చి యూత్ వారి ఆహ్వానం మేరకు వారు ఏర్పాటుచేసిన క్రిస్మస్ స్టార్ ను సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలియచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గవర లక్ష్మీ, కాళ్ళ మండల ఉపాధ్యక్షులు ఓగిరాల రాజేష్, గడి రాము, ప్రధాన కార్యదర్శులు ఇర్రింకి జగన్, అరేటి దిలీప్, నిమ్మకాయల సాయి కుమార్, కార్యదర్శులు యాళ్ళ రవి కుమార్, మొటూరి కృష్ణ, కనగర్ల మణికంఠ, గ్రామాధ్యక్షులు బండారు సోమేశ్వరరావు, పిటకా పనసయ్య, బాలు, కట్టా సతీష్, కొమ్మన రాంబాబు, కోటికలపూడి శివకృష్ణ, గనిశెట్టి సత్యనారాయణ, గనిశెట్టి సురేష్, గనిశెట్టి ప్రసాద్, కొల్లి లక్ష్మణ్, పాపోలు ప్రసాద్, తోట వెంకటేష్, భీమనాదం నాని, చిలకా సతీష్, జనసేన పార్టీ నాయకులు, కార్యక్రకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టిస్టుల జీవితాలు

# స్టాక్ మార్కెట్ లాంటివి: అడివి శేష్



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్ లేటెస్ట్ గా తన హిట్ 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. మామూలుగా అయితే తన సినిమా కథలను తానే రాసుకునే అడివి శేష్ శైలేష్ కొలను డైరెక్షన్ లో హిట్ 2 చేశారు. ఈ సినిమా చేయడానికి తనని ఆసక్తి కలిగించిన విషయాలను ప్రమోషనల్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు అడివి శేష్. హిట్ 1 విశ్వక్ సేన్ చేశాడు.. హిట్ 2 కోసం తనని అడిగితే ముందు చేయనని చెప్పానని.. కానీ ఇదొక ఫ్రాంచైజ్ లా చేస్తున్నారని తెలిసి ఓకే అన్నాను. థ్రిల్లర్ సినిమాల్లో కిల్లర్ ఎవరన్నది అన్ని సినిమాల్లో ఆసక్తికరంగా ఉంటుంది. కానీ ఇందులో మాత్రం ఎలా చేశాడు అన్నది ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. అందుకే హిట్ 2 చేశానని అన్నారు.నాని నిర్మాతగా చాలా కంఫర్ట్. ఒక నటుడికి ఉన్న డౌట్లని ఆయన అర్థం చేసుకున్నారు. అందుకే ఈ సినిమాలో శేష్ కి వచ్చిన కొన్ని డౌట్స్ సాటి హీరోగా నాని అర్థం చేసుకున్నారట. తనకు ఖైదీ విక్రం సినిమాలు చాలా ఇష్టమని.. హిట్ 2 విక్రం సినిమాలా ఆడాలని అన్నారు అడివి శేష్. ఈ మూవీని ఇంటర్వల్ లేకుండా చూస్తే ఇంకా బాగుంటుందని అన్నారు.మేజర్ ఒక బయోపిక్ ఆ కథని తీయడానికి చాలామందిని ఒప్పించాల్సి ఉంటుంది. ఇది డిఫరెంట్ కథ.. కాబట్టి దీనికి ఎలాంటి పర్మిషన్ అవసరం లేదు. హారర్ డ్రగ్స్ సినిమాలు తను చూడలేనని.. కానీ ఈ మూవీలో హారర్ వేరేలా ఉంటుందని అన్నారు అడివి శేష్.ఇక హిట్ 2 ని హిందీలో కూడా రిలీజ్ చేస్తామని అన్నారు అడివి శేష్. ఢిల్లీ ముంబైలో నేరుగా ప్రమోషన్స్ చేసి హిట్ 2 రిలీజ్ చేస్తామని అన్నారు.

# 'అఖండ' విజయానికి వార్షికోత్సవం




బాలకృష్ణ మరియు బోయపాటి కాంబినేషన్ లో వచ్చిన సింహా మరియు లెజెండ్ సినిమాలు భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో వీరి కాంబోలో మూడవ సినిమా గా అఖండ రాబోతుంది అంటూ ప్రకటన వచ్చినప్పటి నుంచి కూడా అంచనాలు భారీగా పెరిగాయి. అంచనాలకు తగ్గట్లుగా అఖండ సినిమా అభిమానులను మాత్రమే కాకుండా ప్రేక్షకులను కూడా సంతృప్తి పర్చడంతో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది.అఖండ సినిమా గత ఏడాది డిసెంబర్ 2వ తారీకున ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సరిగ్గా ఏడాది క్రితం విడుదల అయిన అఖండ సినిమా సాధించిన వసూళ్లు నందమూరి అభిమానులతో పాటు అందరికి కూడా ఆశ్చర్యాన్ని కలిగించింది.దాదాపుగా రెండు వందల కోట్ల వసూళ్లు సాధించడంతో పాటు ఈ మధ్య కాలంలో అత్యధిక థియేటర్స్ లో 50 రోజులు పూర్తి చేసుకున్న సినిమా గా కూడా అఖండ నిలిచింది.బాలకృష్ణ ద్వి పాత్రాభినయం చేసిన అఖండ సినిమాలో హీరోయిన్ గా ప్రగ్యా జైస్వాల్ నటించింది.ముఖ్య పాత్రలో పూర్ణ కూడా కనిపించారు. ఇంకా శ్రీకాంత్ మొదటి సారి ఈ సినిమాలో పూర్తి స్థాయి విలన్ పాత్రలో నటించి మెప్పించాడు. అఖండ విజయం సాధించిన బాలయ్య ఆ జోష్ తో వరుస సినిమాలు చేస్తున్నాడు.బోయపాటి శ్రీను అఖండ విజయం తర్వాత సీక్వెల్ తీస్తానంటూ ప్రకటించిన విషయం తెల్సిందే. బాలయ్య రెండు విభిన్నమైన పాత్రలు చేసిన సినిమాలు ఎక్కువ శాతం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. అఖండ విజయం ఆ విషయాన్ని మరోసారి నిరూపితం చేసింది. అఖండ విజయంకు ఏడాది పూర్తి అవ్వడంతో నందమూరి అభిమానులు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు.

# రెండు సింగాల్ని మించి మూడో సింగం!



బాలీవుడ్ లో 'సింగం' ఫ్రాంచైజీ ఎంత పెద్ద హిట్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. 'సింగం'..'సింగం రిటర్న్స్' చిత్రాలు బాక్సాఫీస్ ని వసూళ్లతో మోతెక్కించాయి. ఐదారు వందల కోట్ల వసూళ్లను రెండు భాగాలు సునాయాసంగా రాబట్టాయి. అప్పటి నుంచి అజయ్ దేవగణ్-రోహిత్ శెట్టి కాంబినేషన్ అంటే అంచనాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ఈ కాంబో నుంచి ఎలాంటి ప్రకటనొచ్చినా బాలీవుడ్ షేక్ అవ్వాల్సిందే అన్న తీరున ఫేమస్ అయ్యారు. ఈ నేపథ్యంలో ఈ జోడి మరోసారి చేతులు కలపడానికి రెడీ అవుతోంది. ఇద్దరి కాంబినేషన్ లో సింగం-3 కి రంగం సిద్ధం చేస్తున్నారు. 'సింగం ఎగైన్' అంటూ మరోసారి రచ్చ చేయడానికి రెడీ అవుతున్నారు. ఈ భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ రెండు భాగాల్ని మించి ఉంటుందని సమాచారం. స్క్రిప్ట్ ని ఆరంభం నుంచి ముగింపు వరకూ ప్రేక్షకుడ్ని పరుగులు పెట్టించేలా కథసిద్ధం చేస్తున్నారుట.కథలో కొత్తదనం చూపిస్తూనే యాక్షన్ పీక్స్ లో ఉండేలా డిజైన్ చేస్తున్నారుట. కాప్ స్టోరీలోనే హాలీవుడ్ రేంజ్ లో యాక్షన్ సన్నివేశాలు ఉండేలా చూస్తున్నారుట. బడ్జెట్ కూడా రెండు భాగాల్ని మించి భారీగా ఖర్చు చేయనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కాంబో సెట్స్ కి వెళ్లడానికి కొంచెం సమయం పడుతుంది. ప్రస్తుతం అజయ్ దేవగణ్ చేతిలో చాలా సినిమాలున్నాయి.ముందుగా వానటి పూర్తిచేయాలి. అలాగే మరికొన్నిసినిమాలకు అడ్వాన్స్ లు అందుకున్నారు. వాటికి డేట్లు కేటాయించలేదు. వాటిని సైతం ఓ కొలిక్కి తీసుకురావాలి. అలాగే రోహిత్ శెట్టికూడా కొన్ని సినిమాల్లో బిజీగా ఉన్నారు. వాటిని ఆయన పూర్తి చేయాల్సి ఉంది. ఆ తర్వాత ఈ ద్వయం 'సింగం ఎగైన్' పై పూర్తి స్థాయితో దృష్టిలో పెట్టే అవకాశం ఉంది. అలాగే అజయ్ దేవగణ్ ఇతర భాషా చిత్రాల్లో కూడా నటిస్తున్నారు. ఆ మధ్య రిలీజ్ అయిన పాన్ ఇండియా చిత్రం 'ఆర్ ఆర్ ఆర్' లో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే.

# ఈ వారసుల సమస్య తీరేదెన్నడు?



టాలీవుడ్ లో వారసులదే హవా అని చెప్పక తప్పదు. స్టార్ హీరోల వార సత్వాన్ని కొనసాగిస్తూ టాలీవుడ్ లో స్టార్ లు రాణిస్తున్న వారూ వున్నారు. స్టార్ డమ్ కోసం ఇప్పటికీ స్ట్రగుల్ అవుతున్న వాళ్లూ వున్నారు. ఇక ప్రొడ్యూసర్స్ ఫ్యామిలీ నుంచి హీరోలుగా ఎంట్రీ ఇచ్చిన వారసులు కూడా స్టార్ డమ్ కోసం స్ట్రగుల్ అవుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇద్దరు వారుసులు మాత్రం కెరీర్ పరంగా చాలా ఇబ్బందికరమైన ఫేజ్ ని ఎదుర్కొంటున్నారు. వారే అక్కినేని అఖిల్ బెల్లంకొండ శ్రీనివాస్.కింగ్ నాగార్జున నట వారసుడిగా తెరంగేట్రం చేసిన అక్కినేని అఖిల్ మూడు సినిమాలతో ఎలాంటి ప్రభావాన్ని చూపించలేకపోయాడు. తొలి మూవీ 'అఖిల్'తో భారీ డిజాస్టర్ ని సొంతం చేసుకుని షాకిచ్చాడు. ఆ తరువాత చేసిన 'హల్లో' మిస్టర్ మజ్ను' సినిమాలు కూడా పెద్దగా ఆడలేదు. ఫైనల్ గా అఖిల్ కి హిట్టు వస్తుందా? అని అంతా అనుమానంగా చూస్తున్న వేళ నాలుగవ సినిమా 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్'తో హిట్ ని దక్కించుకున్నాడు. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో గీతా ఆర్ట్స్ 2 నిర్మించిన ఈ మూవీ అఖిల్ కెరీర్ కు కొంత వరకు బూస్ట్ ని అందించింది.ఇంతకు మించిన విజయాన్ని సొంతం చేసుకోవాలన్న ఆలోచనతో స్టార్ డమ్ ని దక్కించుకోవాలనే పరుగులో అఖిల్ చేస్తున్న లేటెస్ట్ మూవీ 'ఏజెంట్'. సురేందర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. ఏకె ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై అనిల్ సుంకర నిర్మిస్తున్నారు. గత కొన్ని నెలలుగా షూటింగ్ డిలే అవుతూ వస్తున్న ఈ మూవీ అఖిల్ కు తలనొప్పిగా తయారైనట్టు వార్తలు వినిపిస్తున్నాయి. రిలీజ్ డేట్ లు మార్చడం.. చాలా వరకు రీ షూట్ లు చేయడం.. వంటి కారణాలతో ఈ మూవీ బడ్జెట్ అంచనాలని దాటేసిందని ఇప్పుడు ఇదే టీమ్ ని టెన్షన్ పెడుతోందని ఇన్ సైడ్ టాక్.ఈ మూవీపై అఖిల్ భారీ అంచనాలు పెట్టుకున్నాడు. స్పై థ్రిల్లర్ కావడంతో సరికొత్త మేకోవర్ కోసం కఠోరంగా శ్రమించాడు.. సిక్స్ ప్యాక్ చేశాడు.. ఇంత చేసినా ఈ మూవీ రిలీజ్ ఎప్పుడన్నది ఇప్పటికీ మేకర్స్ కి క్లారిటీ లేకపోవడం.. రీషూట్ ల కారణంగా బడ్జెట్ పెరిగిపోవడంతో ఈ ప్రాజెక్ట్ అఖిల్ కు ఇబ్బందికరంగా మారినట్టుగా తెలుస్తోంది. ఇప్పుడు ఇదే తరహా ఇబ్బందిని బెల్లంకొండ సురేష్ తనయుడు బెల్లంకొండ శ్రీనివాస్ ఫేస్ చేస్తున్నాడు.'అల్లుడు అదుర్స్' తరువాత బెల్లంకొండ శ్రీనివాస్ 'ఛత్రపతి' హిందీ రీమేక్ లో నటిస్తున్న విషయం తెలిసిందే. వి.వి.వినాయక్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో మొదలు పెట్టినా ఇంత వరకు పూర్తి కాకపోవడం.. ఇప్పటికీ షూటింగ్ దశలోనే వుండటం ఇబ్బందికరంగా మారిందట. ఎన్నో ఆశలు పెట్టుకున్న బెల్లంకొండ శ్రీనివాస్ దీని కోసం మరో సినిమాని కూడా కమిట్ కాకుండా దీని కోసమే డేట్స్ మొత్తం కేటాయించి వర్క్ చేస్తున్నా ఎంతకీ ఈ ప్రాజెక్ట్ పూర్తి కాకపోడం అతన్ని కలవరానికి గురిచేస్తోందట.ఈ ఇద్దరు వారసుల సమస్య తీరేదెన్న డు.. వారి సినిమాలు బయటికి వచ్చేదన్నడనే కామెంట్ లు వినిపిస్తున్నాయి. 'ఏజెంట్'ని సంక్రాంతికి రిలీజ్ చేస్తామన్న టీమ్ ఇంత వరకు ఎలాంటి అప్ డేట్ ని ఇవ్వకపోవడం 'ఛత్రపతి' రీమేక్ పై బెల్లంకొండ శ్రీనివాస్ టీమ్ ఎలాంటి న్యూస్ చెప్పకపోవడంతో ఈ రెండు ప్రాజెక్ట్ లు ఇప్పట్లో బయటికి రావడం కష్టమే అని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.

# రెండో వారం నుంచి ప్రభాస్-మారుతి రీస్టార్ట్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఓ చిన్న షెడ్యూల్ కూడా పూర్తి చేసుకుంది. డార్లింగ్ బిజీ షెడ్యూల్ నేపథ్యంలో వీలున్నప్పుడే సినిమాకి డేట్లు కేటాయిస్తున్నారు. దీంతో మారుతి గ్యాప్ తీసుకుని తెరకెక్కించాల్సి వస్తోంది. తాజాగా రెండవ షెడ్యూల్ ప్రారంభించడానికి రెడీ అవుతున్నారు.డిసెంబర్ రెండవ వారం నుంచి షెడ్యూల్ ప్రారంభం కానుందిట. నాటి నుంచి ఏకధాటిగా షెడ్యూల్ పూర్తయ్యేవరకూ ప్రభాస్ మరో సినిమా షూట్కి హాజరయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. ఇందుకోసం ఇప్పటికే ప్రభాస్ రంగంలోకి దిగినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయనతో పాటు హీరోయిన్ పై లుక్ టెస్ట్ హిస్తున్నట్లు వినికిడి. ఈ షెడ్యూల్ కోసమే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఓ పాతకాలపు సినిమా థియేటర్ సెట్ ని ఏర్పాటు చేస్తున్నారుట.అందులోనే ప్రభాస్ తో పాటు ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలన్ని చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్ పూర్తయిన తర్వాత యథావిధిగా మళ్లీ ప్రభాస్ 'ప్రాజెక్ట్-కె'..'సలార్' షూట్ లో జాయిన్ కానున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆ రెండు సినిమాలు కూడా ఆన్సెట్స్ లో ఉన్నసంగతి తెలిసిందే. రెండు భారీ యాక్షన్ చిత్రాలైనా ప్రభాస్ ఏమాత్రం అలసట చెందకుడా పనిచేస్తున్నారు. వాటితో పాటు మారుతి సినిమా కూడా లాంచ్ చేసి సెట్స్ కి తీసుకెళ్లడంతో పని పట్ల ఆయన నిబద్ధత ఏంటన్నది అర్థం పడుతుంది. టాలీవుడ్ లో చాలా మంది హీరోలున్నారు. కానీ ప్రభాస్ తో వాళ్లకి పోలిక లేదని చెప్పాలి. ఏడాది ఒక్క సినిమా కూడా రిలీజ్ చేయలేకపోతున్నారు. వాళ్లకన్నా మెగాస్టార్ చిరంజీవి..నటసింహా బాలకృష్ణ ఉత్తమం. సీనియర్ హీరోలు..వయో భారం ఉన్న కుర్ర హీరోల్లా సినిమాలు చేస్తున్నారు. ఈ విషయంలో యంగ్ హీరోలకే పోటీగా నిలుస్తున్నారు. ప్రభాస్ బద్ధకస్తుడని రాజమౌళి లాంటి వాళ్లు జోక్ చేసినా అది కేవలం కొన్ని విషయాల్లోనేనని.... చిత్రీకరణ సమయంలో మాత్రం చాలా ఉత్సాహంతో పాల్గొంటారని తెలుస్తోంది.

# సుకుమార్‌కి డెడ్ లైన్ పెట్టిన అల్లు అర్జున్..!



పుష్ప పార్ట్ 1 ది రైజ్ సృష్టించిన రికార్డుల గురించి అందరికీ తెలిసిందే. సుకుమార్ డైరెక్షన్ టాలెంట్ వందకి వంద శాతం వర్క్ అవుట్ అయిన సినిమా పుష్ప. తను ఏదైతే ఆడియన్స్ కు రీచ్ అవుతుందని అనుకున్నాడో అది అంతకు మించి రీచ్ అవడంతో సినిమా ఆ రేంజ్ సక్సెస్ అందుకుంది. అంతేకాదు పాన్ ఇండియా రిలీజ్ అని సరదాగా వదిలినా రీ సౌండ్ మాత్రం అదిరిపోయింది. పుష్ప రాజ్ యాటిట్యూడ్ నార్త్ ఆడియన్స్ కి బాగా ఎక్కేసింది. అందుకే తెలుగు రెండు రాష్ట్రాలకు ఈక్వల్ గా బాలీవుడ్ లో పుష్ప వసూళ్లు రాబట్టింది.పుష్ప 1 అంచనాలను మించి సక్సెస్ అందుకోగా పుష్ప 2 మీద అందరి గురి ఉంది. ఈమధ్యనే సెట్స్ మీదకు వెళ్లిన ఈ మూవీ ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా సైలెంట్ గా షూటింగ్ కానిస్తున్నారు. అసలు కథ పార్ట్ 2 లోనే ఉందంటూ సుకుమార్ ఇచ్చిన హింట్ ప్రకారం పుష్ప 1 కాదు పుష్ప 2 నే అసలు రచ్చ షురూ చేస్తుందని అంచనా వేస్తున్నారు. పుష్ప 2 మొదలైందనే మాటే కానీ అనుకున్నంత వేగంగా జరగట్లేదు. ఈ మధ్యలో పుష్ప రష్యాలో రిలీజ్ సందర్భంగా మూవీ టీం అక్కడకు షిఫ్ట్ అయ్యింది.అక్కడ కూడా పుష్ప భారీగా రిలీజ్ ప్లాన్ చేశారు. పుష్ప 2 ని అనుకున్న విధంగా అనుకున్న టైం కి పూర్తి చేయాలని చూస్తున్నారు అల్లు అర్జున్. 2023 ఆగస్టు కల్లా ఎట్టి పరిస్థితుల్లో పుష్ప 2 పూర్తి చేయమని సుకుమార్ కి డెడ్ లైన్ పెట్టాడట అల్లు అర్జున్. పుష్ప 2 పూర్తి కాగానే త్రివిక్రమ్ తో అల్లు అర్జున్ సినిమా చేయనున్నాడు. ఆల్రెడీ ఈ కాంబోలో హ్యాట్రిక్ సినిమాలు వచ్చి హ్యాట్రిక్ హిట్లు అందుకున్నాయి. ఇప్పుడు మరోసారి ఈ కాంబో రిపీట్ చేస్తున్నారు. పుష్ప 2 రిజల్ట్ ని బట్టి త్రివిక్రమ్ సినిమా ప్రాజెక్ట్ ఉండబోతుందని తెలుస్తుంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com